# అర్జీలను అధికారులు తక్షణమే పరిష్కరించాలి:జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

**బాపట్ల - నవభూమి :** పిజిఆర్ఎస్ లో నమోదయ్యే అర్జీలను అధికారులు తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. పిజిఆర్ఎస్ కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సోమవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. మా సమస్యలు పరిష్కరించాలంటూ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు వినతి పత్రాల ద్వారా కలెక్టర్ కి విన్నవించారు. 177 అర్జీలు నమోదు కాగా, తన పరిధిలో ఉన్న వాటికి ఆయన తక్షణమే పరిష్కార మార్గం చూపారు. కొన్నిటిని పరిశీలన, మరికొన్నిటిని విచారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తన పరిధిలో లేని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని చెప్పారు. అర్జీల పరిష్కారంపై ప్రజల సంతృప్తి స్థాయి పెరిగేలా అధికారులు పనిచేయాలని కలెక్టర్ చెప్పారు. పి జి ఆర్ ఎస్ పై అధికారులు నిర్లిప్తంగా ఉండరాదన్నారు. ప్రజలు సుభిక్షంగా ఉండడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. 22%ఖ% ఎ క్యాటగిరీలో పెండింగ్లో ఉన్న 108 అర్జీలను తక్షణమే పరిష్కరించాలని ఆర్డీవోలకు సూచించారు. సాధారణ బదిలీల్లో అధికారులు పారదర్శకత పాటించాలన్నారు. బాపట్ల జిల్లాలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులను ఇతర జిల్లాలకు బదిలీ చేయరాదన్నారు. ఆ స్థానంలో పొరుగు జిల్లాల నుంచి అదే హోదాలో వచ్చే వారు ఉంటేనే అనుమతి కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి



జి గంగాధర్ గౌడ్, ఉప కలెక్టర్ లవన్న, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలను విద్యార్థులు వేసవి సెలవుల్లో సద్వినియోగం చేసుకోవాలి


### పెదపాడు గ్రంథాలయంలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన గ్రంథపాలకుడు జాన్ బాబు



**దెందులూరు మే 26 నవభూమి :**వేసవి సెలవుల్లో విద్యార్థులు పాఠశాలలు తెరిచే సమయానికి గ్రంథాలయాల్లో ఉన్న పుస్తకాల్లో ఉన్న విజ్ఞానాన్ని చదివి పై చదువులకు అవసరమైన సమాచారం విజ్ఞానాన్ని పెంపొందించుకుని అభివృద్ధి చెందాలని పెదపాడు గ్రంథాలయ శాఖ గ్రంథ పాలకుడు దుగ్గిపోగు జాన్ బాబు అన్నారు.పెదపాడు శాఖా గ్రంథాలయం నందు ఉచిత వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా సోమవారం విద్యార్థిని విద్యార్థులకు రిసోర్స్ పర్సన్ కే. దుర్గా గారు"గణిత సూత్రాలు"గురించి గణితము అనగానే భయపడే విద్యార్థులకు తేలికగా వారికి అర్థమయ్యే రీతిగా" క్షేత్ర గణితము" త్రిభుజములు, దీర్ఘ చతురస్రము, చతురస్రము, సమాంతర చతుర్భుజము, రాంబస్,వృత్తములు కంకణము,సెక్టార్, ట్రెపిజియం, సమ ఘనము, దీర్ఘ ఘనము, పట్టకము,పిరమిడ్, స్థూపము,శంఖువు, గోళము, క్రమ బహుభుజి గురించి తెలియజేశారు. అనంతరం కోనే నాగ వెంకట ఆంజనేయులు రచించిన"వజ్రాల హారం" అనే నీతి కథను విద్యార్థులచే చదివించడం, కథలు చెప్పించడం,పుస్తక సమీక్ష చేయించడం జరిగినది.తరువాత విద్యార్థిని విద్యార్థులకు దేశభక్తి గీతాలు నేర్పించి వారితో పాడించడం జరిగినది.ఈ కార్యక్రమమునకు 21 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొని నారు. ఈ కార్యక్రమం పెదపాడు గ్రంథ పాలకుడు దుగ్గిపోగు జాన్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. పాల్గొనిన విద్యార్థినీ విద్యార్థులకు స్నాక్స్ పంచిపెట్టడం జరిగినది అని తెలియజేశారు.

## కొవ్వలిలో అభయాంజనేయ స్వామిని దర్శించుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ

### ఏలూరు యువజన విభాగం అధ్యక్షులు కామిరెడ్డి నాని బాబు



**దెందులూరు మే 26 నవభూమి:**హనుమాన్ జయంతి సందర్భంగా పలు గ్రామాల్లో జయంతి ముగింపు కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. దెందులూరు మండలం కొవ్వలి గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ పక్కన ఉన్న యాదవ నగర్ సమీపంలో శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయం వద్ద భక్తులు పెద్ద ఎత్తున స్వామివారిని దర్శించుకున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఏలూరు జిల్లా అధ్యక్షులు కామిరెడ్డి నాని బాబు శ్రీ అభయాంజనేయ స్వామి వారి కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు వచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతోపాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాటి సుధాకర్, గొల్ల వీరస్వామి పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు కామిరెడ్డి నాని బాబుతో పాటు ఉన్నారు.దెందులూరు మండలం కొవ్వలి గ్రామంలో ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఏలూరు జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కామిరెడ్డి నాని.

## కడప మహానాడులో అతిధులను పలకరించనున్న గోదావరి ఆవకాయ ఘాటు




**దెందులూరు మే 26 నవభూమి :**దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో ట్రక్కుల్లో కడపకు తరలివెళ్లిన వేలాది పచ్చడి మామిడికాయలు.కొత్త అవకాయను సిద్ధం చేయటానికి మామిడి ముక్కలు కొట్టే వారిని, పచ్చడి పెట్టే వారిని సైతం ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటు చేసి దెందులూరు నుంచి కడపకు తీసుకెళ్లిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ – కడప మహానాడు శిబిరం వద్ద ప్రారంభమైన కొత్త అవకాయ వంటకం – స్వయంగా పర్యవేక్షిస్తున్న చింతమనేని కొత్త ఆవకాయ వంటకంలో చింతమనేని తో పాటు తాము సైతం అంటూ చేయి కలిపిన తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి శ్రీ రాధాకృష్ణ, స్వచ్ఛ ఆంధ్రా కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పట్టాభి..తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమంలో పాల్గొనే కార్యకర్తలకు, అతిథులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, వంటకాల తయారీ, నాణ్యత, వడ్డింపు అంశాలను పర్యవేక్షించే భోజనాల నిర్వహణ కమిటీలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కు బాధ్యతలు అప్పగించిన అధిష్టానం సోమవారం ఉదయం నుంచే కడపలో ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ చింతమనేని అంటేనే హాట్ హాట్... ఇక ఆయన స్వయంగా చేయిస్తున్న కొత్త ఆవకాయ అంటే మరింత ఘాటు ఘాటు అంటున్న తెలుగు తమ్ముళ్ళు.



### అధికారులు క్షేత్రస్థాయిలో వెళ్లి

# పిజిఆర్ఎస్ అర్జీలను పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం మే,26 నవభూమి :**అధికారులు క్షేత్రస్థాయిలో వెళ్లి పి జి ఆర్ ఎస్ అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం తాడిపత్రిలోని మున్సిపల్ కార్యాలయపు సమావేశ మందిరంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డితో కలిసి ప్రజల నుంచి ఆర్జీలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ స్వీకరించారు.లిజిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మాలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ జి.రామకృష్ణారెడ్డి, డిప్యూటీ కలెక్టర్ లు రామ్మోహన్, మల్లికార్జున వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజల నుంచి 364 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.లిఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీదారులు నుండి స్వీకరించిన అర్జీలను అధికారులు పరిష్కరించడంతోపాటు క్షేత్రస్థాయిలో వెళ్లినేరుగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. ప్రజా పరిష్కార వేదికలో 70 నుండి 80 శాతం భూ సంబంధిత సమస్యలు, సర్వే, పంచాయతీ రాజ్, మున్సిపల్ శాఖలకు సంబంధించి పిటిషన్లు అందుతున్నాయన్నారు. తాను క్షేత్ర స్థాయిలో వెళ్ళినప్పుడు ప్రజలు అందించే అర్జీలను, జిల్లా కేంద్రంలో తన ఛాంబర్ నందు ప్రజల నుండి స్వీకరించే అర్జీలను కూడా పిజిఆర్ఎస్ తహసిల్దార్ కు పంపిస్తున్నామన్నారు. ఆర్జీలు అన్నింటికీ ఎండార్స్మెంట్లను అర్జీదారులకు పంపడం జరుగుతోందన్నారు. ప్రజల నుండి పలుమార్లు అందే అర్జీలను పరిశీలించడానికి ఒక విధానాన్ని ప్రవేశపెట్టామన్నారు.ఆ విధానంలో ముందుగా అర్జీ దారుని ఆధార్ నెంబర్తో గతంలో వారు ఏదైనా అర్జీలను ఇవ్వడం జరిగిందా పరిశీలించాల్సి ఉంటుందన్నారు. ఒకవేళ ఇచ్చి ఉంటే ఏ ఏ సందర్భాల్లో ఇచ్చారో ఆ వివరాలన్నింటిని గులాబీ రంగు పేపర్ నందు నమోదై ప్రింట్ కావడం జరుగుతుందన్నారు. ఆ వివరాలను ఆధారంగా ఆ పిటీషన్ గతంలో ఎందుకు పరిష్కరించలేకపోయారో అధికారులు కూలంకుశంగా పరిశీలించాల్సి ఉంటుందన్నారు.జిల్లా అధికారులు వారంలో ఒకసారి క్షేత్రస్థాయిలోకి వెళ్లి అర్జీలను పరిష్కరించాలన్నారు. వాటిని నాణ్యతతో కూడిన పరిష్కారం చేయాలని, అలాగే జిల్లా లోని ఇతర శాఖల అధికారులు సైతం క్షేత్రస్థాయిలో వెళ్లి సమస్యలు పరిష్కరించాలన్నారు. తాను, జాయింట్ కలెక్టర్ కూడా పిజిఆర్ఎస్ అర్జీలను క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిష్కరించడం జరుగుతోందన్నారు. అర్జీదారునికి ఎండార్స్మెంట్ రసీదును అందివ్వాలని, దాంతోపాటుగా ఆ ఎండార్స్మెంట్ ను పి జి ఆర్ ఎస్ వెబ్సైట్ నందు అప్లోడ్ చేయాలన్నారు. దాన్ని ప్రింట్ తీసి పోస్ట్ ద్వారా అర్జీదారునికి పంపాలని, అర్జీ దారుని ఫోన్ నెంబర్ ఆధారంగా వారి వాట్సాప్ కు పంపడంతో పాటు సంబంధిత గ్రామస్థాయి అధికారికి నేరుగా అందించాలన్నారు.అర్జీని స్వీకరించే సమయంలోనే వారు తరుచుగా ఉపయోగించే ఫోన్ నెంబరు మాత్రమే అడిగి నమోదుచేయాలన్నారు. ఈ ప్రక్రియను పిజిఆర్ఎస్ నిర్వహించే అధికారులందరూ తప్పనిసరిగా పాటించాలని, వచ్చేవారం నుండి అర్జీదారులకు ఎండార్స్మెంట్ చేరిందని అర్జీదారులు చెప్పేలా మీ చర్యలుండాలన్నారు.లిఈ సందర్భంగా తాడిపత్రి జర్నలిస్టులు తాడిపత్రి పట్టణంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటుచేయాలని, జర్నలిస్టులకు ఇంటి పట్టాలను పంపిణీ చేయాలని, జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అమలు పరచాలని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమంలోఅనంతపురం ఆర్డిఓ కేశవ నాయుడు,జెడ్పి డిప్యూటి సీఈఓ రామసుబ్బయ్య, డిసిఓ అరుణకుమారి, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, డిఎండబ్ల్యూఓ రామ సుబ్బారెడ్డి, ఎల్డిఎం నరేష్ రెడ్డి, హౌసింగ్ పీడీ శైలజ, సిపిఓ అశోక్ కుమార్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, సర్వే ఏడి రూప్ల నాయక్, జిల్లా మలేరియా అధికారి ఓబులు, డ్వామా పిడి సలిం భాష, పిఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, డిఈఓ ప్రసాద్ బాబు,డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ కిరణ్ కుమార్, డిటిసి వీర్రాజు, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణ చౌదరి, మైన్స్ డిడి వెంకటేశ్వర్లు, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి,డి టి డబ్ల్యూ ఓ రామాంజనేయులు, ఐ సి డి ఎస్ పి డి. నాగమణి, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, ఆయా శాఖల జిల్లా అధికారులు, తాడిపత్రి మునిసిపల్ కమీషనర్ శివరామకృష్ణ,తాడిపత్రి,పెద్ద పప్పూరు, యాడికి, పెద్ద వడుగూరు తహశీల్దార్లు,తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి కాలువల ఆక్రమణల నివారణతో పాటు చెత్తాచెదారాలు కాలువలోకి రానియకుండా చర్యలు తీసుకోండి

◆ జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్, కోరిన సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు



**దెందులూరు మే 26 నవభూమి:**కృష్ణ గోదావరి కాలువలో ఆక్రములు తొలగింపు తో పాటు కాలువలోకి ప్లాస్టిక్ వ్యర్థాలు చెత్తాచెదారాలు రాకుండా చర్యలు తీసుకోవాలని ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వికి రైతులు.సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు కలెక్టర్ కోరారు.ఏలూరు జిల్లా,కృష్ణ కాలువ ఏలూరు పట్టణ పరిధిలో సుమారు 6.50 కి.మీ పొడవునా ప్రవహించి తూర్పు లాక్ వద్ద గోదావరి ఏలూరు కాలువలో కలుస్తుంది. ఈ కృష్ణ కాలువ ఆయకట్టు ద్వారా పంటకు సాగునీరు, త్రాగునీరు అందించే గ్రామాలు మాదేపల్లి, జాలిపూడి, చాటపర్రు, పాలగూడెం, శ్రీపర్రు, పొణంగి, కొత్త ముప్పర్రు ఆయకట్టు రైతులు మేము ఈ కాలువ పైన ఆధారపడి యున్నాము. మరియు ఈ కాలువ మొత్తం ఆయకట్టు సుమారు 23000 ఎకరాలు. మాకు సాగునీరు చివర వరకు రావడమలేదు ఎందుకనగా, కృష్ణ కాలువ రేవు గట్ల ప్రక్కనే నివాసముంటున్న ప్రజలు, వ్యాపారస్తులు ప్లాస్టిక్ చెత్త వ్యర్థాలను మరియు అక్కడక్కడ బిల్డింగ్ వేస్ట్ మెటీరియల్స్ కాలువలో, కాలువ గట్టుపై, కాలువ రేవు వద్దనే పడవేస్తునారు, ఇలా చేయుట వలన కాలువ ప్రవాహానికి అడ్డంకి ఏర్పడి నీరు చివర వరకు చేరడం లేదు.అందువలన మాకు చివరి ఆయకట్ నీరు చేరక చాల ఇబ్బందులు పడుతున్నాముని మీకు తెలియచేయుచున్నాము. ఈ కృష్ణ కాలువ లోనికి ప్లాస్టిక్ చెత్త వ్యర్థాలను, కాలువ గట్టుపై, కాలువ రేవు వద్దనే పడ వేయకుండ ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ వారి తగు సూచనలు ఇచ్చి రేవు గట్లపై ఎటువంటి చెత్త వేయించకుండా మరియు కాలువలో ఉన్న ప్లాస్టిక్ చెత్త వ్యర్థాలను తొలగించే చర్యలు ప్రతి సంవత్సరము జరిగేటట్లు చేపట్టాలని, మాయందు దయవుంచి మాకు నీరు వచ్చునట్లు చేసి మా రైతు కుటుంబములను ఆదుకొనువలసినదిగా కోరుచున్నామని తెలిపారు. గోదావరి కాలువ డిసి చైర్మన్ వెలమాటి రాంబాబు,కలిపిండి అప్పారావు) వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్-4 మాగంటి నవీన్ చంద్రబోస్) వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్-5, పర్వతనేని రంగారావు. రైతులు సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు.

### కాకాణి గోవర్ధన్ రెడ్డిపై

# నమోదు చేసిన కేసు ఒక ఫాల్స్ కేసు

◆ కూటమి ప్రభుత్వానికి సరైన గుణపాఠం చెప్పడానికి ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారు: పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి



**నెల్లూరు,మే 26,(నవభూమి)::**అబద్ధపు స్టేట్మెంట్ ఆధారంగా మైనింగ్ విషయంలో పోలీసులు కాకాని గోవర్ధన్ రెడ్డిపై అక్రమ కేసు నమోదు చేశారని,కాకాణి గోవర్ధన్ రెడ్డిపై నమోదు చేసిన కేసు ఒక ఫాల్స్ కేసు అని,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అక్రమ కేసులకు భయపడదని.. చట్టబద్ధంగా వాటన్నింటిని ఎదుర్కొంటామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇంచార్జ్,ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.తిరుపతి జిల్లా వెంకటగిరిలో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిపై అక్రమ అరెస్టుపై వైఎస్ఆర్సిపి వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డితో కలిసి వైసిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్,ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు మైనింగ్ విషయంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో ఆరోపణలు వస్తే.. వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అధికారులు విచారణ జరిపి.. అలాంటిదేమీ లేదని తేల్చారని అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గోవర్ధన్ రెడ్డిని నిర్బంధించాలనే ఒకే ఒక్క ఉద్దేశంతో ఈ ఫాల్స్ కేసు నమోదు చేశారని మండిపడ్డారు.ఈ కేసులో కాకాణి గోవర్ధన్ రెడ్డితో పాటు మరో ఇద్దరిపై కూడా అక్రమ కేసులు నమోదు చేశారని అన్నారు.ఎవరో ఒకరి వద్ద అబద్ధపు స్టేట్మెంట్ రికార్డు చేసి..దాని ఆధారంగా కాకాణిపై పోలీసులు తప్పుడు కేసు నమోదు చేశారని దుయ్యబట్టారు.ఇది ముమ్మాటికి అక్రమ కేశానని.. ఈ కేసుకు సంబంధించి ఎలాంటి ఆధారాలు కూడా లేవని అన్నారు.ఈ కేసులో కాకాణి గోవర్ధన్ రెడ్డి గారిని ఎ 4గా చేర్చి కూటమినేతలు బెయిల్ రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు.అనంతరం కాకాణిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుతో పాటు పలు సెక్షన్ల కింద పోలీసులు కేసులు నమోదు చేసి.. ఓటమినేతలు పైశాచిక ఆనందం పొందుతున్నారని భయపెట్టారు.అయితే కాకాణి గోవర్ధన్ రెడ్డిని అరెస్టు చేసిన పోలీసులు.. వారిని ఎక్కడ అరెస్టు చేశారో.. ఎప్పుడు తీసుకువచ్చారన్న కనీస సమాచారాన్ని.. ఇప్పటివరకు ప్రజలకు కానీ,మీడియా కానీ తెలియజేయకపోవడం చట్ట విరుద్ధమన్నారు.మాజీ మంత్రిగా,శాసన సభ్యులుగా,జిల్లా పరిషత్ చైర్మన్ గా ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించిన కాకాని గోవర్ధన్ రెడ్డిపై ఈ విధంగా నిర్బంధించడం దుర్మార్గం అన్నారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వ కనుసనల్లో సైదాపురంలో అడ్డగోలుగా మైనింగ్ జరుగుతున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.ఈ విధంగా ప్రతిపక్ష పార్టీ నేతలను అరెస్టులు చేయడం.. సిగ్గుచేటు అన్నారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చిన్నచిన్న నాయకులు చేసిన తప్పులకు ఇప్పుడున్న మంత్రులను,ఎమ్మెల్యేలను అరెస్టు చేయాలని భావిస్తే ఒక్కరు కూడా బయట తిరగలేరని హెచ్చరించారు.కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో.. వాళ్ళు రోడ్ల మీదకు వస్తే నిలదీసేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని అన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడి ఈ ఏడాది కాలం పూర్తయిన సందర్భంగా జూన్ 4వ తేదీను వెన్నుపోటు దినంగా పాటించాలని ఇప్పటికే మా అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి పిలుపు ఇచ్చి ఉన్నారని.. అందుకు అనుగుణంగా జూన్ 4వ తేదీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తాయని తెలిపారు.ఇదే ధోరణిలో తెలుగుదేశం పార్టీ వ్యవహరిస్తే..రాబోయే రోజుల్లో ప్రజలే ఆ పార్టీ కి బుద్ధి చెప్పే రోజు.. దగ్గరలోనే ఉందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోతునూరు గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతులు విద్యార్థులకు శిక్షణ





**దెందులూరు మే26 నవభూమి:** పోతునూరు శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతులలో భాగంగా 19 మంది విద్యార్థులకు నీతి కదలని చెప్పడం జరిగిందని పోతునూరు గ్రంథాలయ గ్రంథ పాలకుడు జి రాంబాబు తెలిపారు. సోమవారం పోతునూరు గ్రంథాలయంలో 25 మంది విద్యార్థులకు శిక్షణ తరగతుల్లో భాగంగా విద్యార్థులకు కొద్దిసేపు పుస్తకాలు చదివించి నీతి కథలను వివరించడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పోతునూరు గ్రంథ పాలకుడు జి రాంబాబు సూచించారు.

## అయ్యప్ప మాల ధరించేవారు ఎలాంటి సంకోచాలు లేకుండా ధరించవచ్చు





**దెందులూరు మే 26 నవభూమి :**అక్టోబర్లో జరిగే పడమర వీధి గంగానమ్మ జాతర పురస్కరించుకుని అయ్యప్ప మాలదారులు ఎటువంటి సంకోచం లేకుండా దీక్ష చేపట్టవచ్చునని ,జాతరకు దీక్ష చేపట్టేందుకు ఎటువంటి సంబంధం లేదని గురుస్వాములు లింగమల్లు శ్రీనివాస ఏంద్ర బాబు, తడికమళ్ళ ప్రసాద్ గురు స్వామి స్పష్టం చేశారు .ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు .అక్టోబర్లో పడమర వీధి గంగానమ్మ జాతర మూడు నెలలపాటు జరగనుందన్నారు, ఈ సమయంలో అయ్యప్ప మాలధారణ చేయవచ్చా, లేదనే సం కోసం లోఉన్నారన్నారు, జాతర సమయంలో నిరభ్యంతరంగా అయ్యప్ప మాల స్వీకరించవచ్చునని తెలిపారు. అలాగే అయ్యప్ప మాల తో పాటు గోవింద మాల సాయి మాల ఇతర మాలలు ధరించే భక్తులు కూడా ఎటువంటి అనుమానం లేకుండా మాల ధారణ చేసుకో వచ్చునన్నారు .జాతరలో కేవలం వివాహ వేడుకలు ఇతర వేడుకలు చేసుకోరాదన్నారు మాల ధారణ తో పాటు, అనేక ప్రాంతాల్లో స్వాములకు భిక్షా కార్యక్రమం కూడా యధావిధిగా సాగుతుందన్నారు, శబరిమల వెళ్లే భక్తులు టికెట్లు బుక్ చేసుకునీ ఇటువంటి సందేహాలు కి తావు లేకుండా మాల ధారణ చేపట్టవచ్చును అన్నారు .అనుమానం ఉన్న స్వాములు ఎవరైనా నేరుగా గురుస్వాములను సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాల్సిందిగా వారు విజ్ఞప్తి చేశారు, ఈ సమావేశంలో గురుస్వాములు మోటూరి గంగాధర్ రావు, తలారి రాము ,ఎం శ్రీనివాసరావు,, జగపతి స్వామి ,నాగేంద్ర తిరుమలరావు ,కె జగన్మోహన్రావు , లింగ మల్లు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 27 నుంచి గుగుడు కుళ్లాయి స్వామి బ్రహ్మోత్సవాలు

### అధికారులతో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశం



**అనంత పురం మే 26 నవభూమి :**శింగనమల నియోజకవర్గము నార్పల మండలం శ్రీ గూగూడు కుల్లాయి స్వామివారి బ్రహ్మోత్సవాల గురించి అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీ నారాయణ తో కలిసి నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో తీసుకోవలసిన తగు జాగ్రత్తలు, అన్ని సౌకర్యాల ఏర్పాట్లపై అధికారులకు తెలియజేశారు. ఎక్కడ ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించాలని అధికారులకు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తున్న సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చర్యలు చేపట్టాలని కోరారు. గూగుడు గ్రామాన్ని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ దత్తకు తీసుకున్న విషయాన్ని గుర్తు చేస్తూ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ధన్యవాదాలు తెలిపారు. జూన్ 27 నుంచి జులై 9 వరకు జరుగుతున్న కుల్లాయి స్వామి బ్రహ్మోత్సవాలకు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక , తెలంగాణ రాష్ట్రాల నుంచి భక్తాదులు హాజరు కానున్నడంతో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అధికారులతో సమీక్షించారు. రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసా నాయుడు కూడా ఏర్పాట్ల గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ అధికారులు,కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు,అన్ని శాఖలకు సంబంధించిన మండల స్థాయి అధికారులు, కూటమి పార్టీల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.





# సీసీఆర్సీ కార్డుల లక్ష్యాలను పూర్తి చేయాలి :జిల్లా కలెక్టర్ వెంకట మురళి

**బాపట్ల - నవభూమి :** సీసీఆర్సి కార్డుల జారీ, అన్నదాత సుఖీభవ పథక అమలుపై రాష్ట్ర రాజధాని అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వ్యవసాయ శాఖ ప్రధాన కార్యదర్శి బుడతి రాజశేఖర్, వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీ రావు, సిసిఎల్ఏ ప్రత్యేక కార్యదర్శి జయలక్ష్మి సోమవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో సీసీ ఆర్సీ కార్డుల జారీ జూన్ మాసంలోపు పూర్తి చేయాలన్నారు. ఈ కార్డులను నిజమైన రైతులకు ఇవ్వకుండా ఇతరులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. సిసిఆర్సి కార్డులను రెన్యువల్ చేసి వారికి బ్యాంకు రుణాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకంలో ల్యాండ్ రికార్డులను ఆధార్తో అనుసంధానం చేయాలన్నారు. ఆధార్ తో లింక్ కానీ భూములను తహసిల్దార్లచే వాటిని వెంటనే అనుసంధానం చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు. బాపట్ల జిల్లాలో గత సంవత్సరం లక్ష సిసిఆర్ సి కార్డులకు గాను 92 వేల కుటుంబాలకు కార్డులు జారీ చేయడమైనదని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. వీరిలో 11370 కుటుంబాలకు 55 కోట్లు రుణం ఇవ్వడమైనదని ఆయన తెలిపారు. ఈ సంవత్సరం ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయుటకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మూడు లక్షల 41 వేల 974 మంది రైతులు ఉన్నారని ఆయన తెలిపారు. జిల్లాలో 80% ల్యాండ్ రికార్డులను ఆధార్తో అనుసంధానం చేయడమైనది అని తెలిపారు. మిగిలిన వాటిని పూర్తి చేయుటకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. జిల్లాలో సిసిఆర్సి కార్డుల లక్ష్యాలను పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని ఆయన వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ పాల్గొన్నారు.



# ప్రజలు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలి

### నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆనంద్

### ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 407 అర్జీలు



**నెల్లూరు,మే 26,(నవభూమి):** ప్రజలు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్,డిఆర్వో ఉదయ భాస్కర్‌రావు, డిపివో శ్రీధర్‌రెడ్డి,జడ్పీ సిఇవో విద్యారమ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను జాప్యం లేకుండా వెంటనే పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు,ఇతర రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు.ప్రతి అర్జీని కూడా క్షుణ్ణంగా పరిశీలించి ప్రజలు సంతృప్తి చెందేలా నిర్దిష్ట గడువులోగా నాణ్యమైన పరిష్కారం చూపించాలని,పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో అర్జీదారులకు వివరించాలన్నారు. ప్రజాస మస్యల పరిష్కార వేదికకు 407 అర్జీలు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 407 అర్జీలను ప్రజలు అందజేశారు.వీటిలో ఎక్కువగా రెవెన్యూశాఖకు సంబంధించి 133,మున్సిపల్ శాఖకు సంబంధించి 17,సర్వేకు 46, పంచాయతీరాజ్ శాఖకు 16,పోలీసుశాఖకు 52, సివిల్ సప్లయిస్‌కు విభాగానికి సంబంధించి 31 అర్జీలు అందాయి. ఈ అర్జీలపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# కొవ్వలిలో హనుమాన్ జయంతి సందర్భంగా భారీ అన్నదానం





**దెందులూరు మే 26 నవభూమి:** దెందులూరు మండలం కొవ్వలి గ్రామంలోని హైస్కూల్ వెనకాల వేంచేసియున్న శ్రీ భక్తాన్ని స్వామివారి ఆలయమునందు గత ఐదు రోజులుగా హనుమాన్ జయంతి మహోత్సవములు జరుగుచున్నవి ఐదవ రోజు సందర్భంగా గ్రామస్తులు గ్రామ నాయకులు మండల నాయకులు ప్రజాప్రతినిధులు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారికి పూజలు చేసి పూల మాలలు అర్పించి ప్రసాదాన్ని సమర్పించారు, శ్రీ భక్తాంజనేయ ఆలయ కమిటీ వారు పాల్గొని కొవ్వలి గ్రామస్తులు అందర్నీ కూడా ఆయురారోగ్యాలు ఐశ్వర్యాలతో కాపాడాలని శ్రీ భక్తాంజనేయ స్వామి వారిని కోరుకున్నారు. తధానంతరము తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగినది గ్రామంలోని సీనియర్ నాయకులు యువ నాయకులు పిల్లలు పెద్దలు అందరూ కూడా ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.


# అంబేద్కర్ కోనసీమజిల్లాలోని గోదావరిలో యువకులు గల్లంతు



**అమలాపురం . మే26.( నవభూమి ప్రతినిధి) :** ముమ్మిడివరం మండలం కమినిలంక సమీపంలో గోదావరి స్నానానికి వెళ్లి ఎనిమిది మంది యువకులు గల్లంతయ్యారు. కె గంగవరం మండలం శేరులంక గ్రామంలో ఒక ఇఃటికి శుభకార్యక్రమానికి వివిధ ప్రాంతాలనుండి విచ్చేసిన యువకులు సోమవారం ప్రక్కనే వున్న గోదావరి స్నానానికి వెళ్లి గోదావరిలో పదకొండుమంది దిగారు. వారిలో ఎనిమిది మంది గల్లంతయ్యారు. వీరిలో కాకినాడకు చెందినవారు నలుగురు వున్నారు. మండపేటకు ఐ పోలవరంనకు చెందినవారు ఉన్నారు. అక్కడకు వచ్చిన కుటుంబాలు శోకసముద్రంలో మునిగి పోయారు. పోలీసులు స్థానికులు గాలింపు చర్యలు చేపడుతున్నారు. పూర్తి వివారాలు తెలియ వలసివుంది.

# మహానాడుని విజయవంతం చేయండి

### ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



**కమలాపురం, మే 26 (నవభూమి)** కడపలో నేటి నుంచి మూడు రోజుల పాటు జరగనున్న మహానాడును విజయవంతం చేయాలని కమలాపురం నియోజకవర్గ ప్రత్యేక పరిశీలకుడు, పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు కమలాపురం నియోజకవర్గం నుంచి వేలాదిగా కార్యకర్తలు తరలివచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని అవసరమైన ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఈ నేపథ్యంలో చెన్నూర్ మండలంలోని నాయకులు, కార్యకర్తలతో ఆయన ఈరోజు ప్రత్యేకంగా సమావేశమై ఏర్పాట్లపై చర్చించారు. కార్యకర్తల రవాణా, భోజన, వసతి తదితర అంశాలపై సమగ్రమైన ప్రణాళిక రూపొందించాలని ఆయన హితవు పలికారు. పార్టీ పరంగా మహానాడు ఒక ముఖ్యమైన వేదిక అని, కార్యకర్తల ఉత్సాహం, చొరవతో ఈ కార్యక్రమాన్ని ఘనవంతం చేయాలని ఏలూరి సాంబశివరావు కోరారు.

# డోలి మోతలు అరికట్టడంలో ప్రభుత్వ వైఫల్యం









**మాడుగుల మే 26 నవభూమి :** డోలిమోతలు అరి కట్టడంలో పాలక పార్టీలు వైపల్యం తీవ్రంగా ఉందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి వెంకన్న పేర్కొన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లయినా రహదారి అడగని గిరిజన ప్రాంతాల్లో ప్రజలు ప్రాణాలను భుజాలపై మోస్తున్నారు. అత్యవసర వైద్యం కోసం ఆస్పత్రికి వెళ్లాలంటే అంబులెన్స్ ఉండదు. రోడ్డు మార్గం అసలే లేవు నిండు గర్భిణీ అయినా,పసిపాప అయినా పండు ముసలి అయినా వారి ప్రాణాలు గాల్లో దీపంలా మిణుకు మిణుకు మనాల్సిందేనని తెలిపారు. అత్యవసర వైద్యానికి రోగుల్ని, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, వృద్ధులు, చిన్న పిల్లలను తరడలించడానికి డోలీలే దిక్కన్నారు.సరైన రహదారి సౌకర్యం లేక,అత్యవసర సమయాల్లో వైద్యం కోసం మైళ్ల కొద్దీ దూరం డోలీల్లో మోసుకె ళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మార్గ మధ్యం లోనే మృతి చెందిన సంఘటనలు కోకొల్లలు.ఇక ఈడోలీలోనే విగత జీవిగా మిగలి పోతానేమో ఈ ప్రయాణంలో తల్లిగా ముద్ర గాంచడానికి తల్లి బంధం కి దూరమైతే కారణ మేవరు చెప్పగలరా! ఈ తల్లి ప్రశ్నకు సమాధానం దొరికేదెప్పుడు? అని ప్రశ్నిస్తున్నారు. శాస్త్రీయ సాంకేతిక విజ్ఞానం పెరిగి,చంద్ర మండలానికి సైతం వెళ్లొస్తున్న రోజుల్లో కూడా గిరిజన గ్రామాలు రోడ్డు వసతిలేక ప్రాణాలు ఫణంగా పెట్టాల్సి వస్తోందని తెలిపారు ఈ ప్రాంతంలో కొన్ని చోట్ల కేవలం కాలిబాట మాత్రమే ఉంటుంది కొన్నిసార్లు మోటార్ బైక్ కూడా వెళ్లడం కష్టమేనని తెలిపారు.దారంతా వాగులు వంకలు, రాళ్లు, ఎత్తు పల్లాలు. అలాంటి చోట. అనారోగ్యంతో బాధపడే మనిషిని డోలీలో భుజాలపై మోస్తూ వెళ్లడం ఒక దుస్సాహసం. అలాంటిది. అనకాపల్లి, జిల్లా ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజనులకు వైద్యం పెద్ద సవాళ్ళుగా మారింది. తాజాగా దేవరాపల్లి మండలం బోడిగరువు ఆదివాసీ గ్రామానికి చేందిన మహిళను ఐదు కీలోమీటర్లు దూరం డోలికట్టి మోసుకువచ్చారు,బలిపురం గ్రామానికి ఐదు సంవత్సరాల చిన్నారి, చని పోతే చేతులపై మోసుకోని వెళ్ళారు అల్లూరి జిల్లా అనంతగిరి మండలంలోని మంద్రాబులో రెండు నేలలు చిన్నారి కేజీహెచ్ లో చని పోతే 20 కిలోమీటర్లు చేతులపై మోసుకువెళ్ళారు. గత నెలలో విజయనగరం జిల్లాలో యస్ కోట మండలం రేగపుణ్యగిరి నుంచి డోలీలో మోసుకెళుతున్న గర్భిణీ మార్గ మధ్యంలోనే బిడ్డకు జన్మనిచ్చింది. ఇలాంటి సంఘటనలు గ్రామాలు అనేకం ఉన్నాయి. ఈ దేశంలోని ప్రతి పౌరుడికి వైద్యం ప్రాథమిక హక్కు కానీ, గిరిజన ప్రజలకు మాత్రం అది దుర్భిణీ వేసి చూసినా కనిపించనంత దూరంఉంది ప్రతి మనిషికి సమానమైన ఆరోగ్య సేవలు అందించడం మన సమాజపు నైతిక ప్రమాణం అంటారు. ఇది ఎక్కువ అమలు కావడం లేదు అమృతోత్సవాలు, గిరిజనోత్సవాలు డోలీ మోత లేకుండా ఒక్క చావునైనా ఆపగలిగిందా? అంటే పాలకవర్గాలు తెల్ల మొహం వేయాల్సిందే. రాకెట్ ప్రయోగాల్లో సెంచరీ చేసిన దేశంలో కొండ గుండెకు చికిత్స చేసే నైతికత కొరవడింది. దశాబ్దాలుగా అధికార పీఠాలపై కూర్చున్న ప్రతి ఒక్కరూ 'అభివృద్ధి లక్ష్యం పథకాలు సిద్ధం' అంటూనే ఉన్నారని అన్నారు. డోలీయానం మాత్రం కోన సాగుతూనే వుంది. ఏళ్ల కేళ్లు గడచిపోతూనే ఉన్నాయి. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది గిరిజన ప్రాంతాల అభివద్ధి. ఎక్కడైనా ఒకటి అరా శంకుస్థాపనలు జరిగినా. ఆచరణలో గజం రోడ్డు కూడా నిర్మాణమైన దాఖాలా ఒక్కటీ కనబడదు. ఇటీవల ఉపముఖ్యమంత్రి చేసిన శంకుస్థాపనే దీనికి నిదర్శన మన్నారు అద్భుత కట్టడాల రాజధానే కాదు అట్టడుగు వర్గాల అభివృద్ధి కూడా అజెండాగా ఉండాలి. గిరిజనుల ఓట్లపై ఉన్న శ్రద్ధ, వారి అభివృద్ధిపై లేదని చెప్పడానికి నిత్యం సాగుతున్న 'డోలీ మోతలే నగ్న సాక్ష్యాలు డోలీ యాన మన్నది గిరిజన జీవితాల్లో వేదన భరిత నిట్టూర్పు. అది పాలనా విఫలతను ప్రతిబింబించే నిశ్శబ్ద అరుపు. ఈ నిశ్శబ్ద గళాన్ని ప్రభుత్వం వినాలి. బస్సులు, అంబులెన్స్ల కంటే ముందు జనజీవన స్రవంతిలో భాగమయ్యేందుకు అవసరమైన రహదారులు నిర్మించాలి. వైద్య సౌకర్యాలు అందించాలి ఈకాలంలో పవన్ కల్యాణ్ అడవి బాటపట్టారు చంద్రబాబు నాయుడు ఇక డోలిమోతలు ఉండటానికి విలు లెదన్నారు ఈమాటల్లో నిజమేంత్తో ఈడోలిమోతలె నిదర్శనమని వెంకన్న పేర్కొన్నారు ఇప్పటికైనా గిరినులకు కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేసారు.

### యువతిని ప్రేమించి, వేధించి బలన్మరణానికి కారకుడైన

# పెట్టా మురళీ క్రిష్ణను వెంటనే అరెస్ట్ చేయాలి!

- ◆ మట్టా సునీత బలాన్మరణంపై సమగ్ర దర్యాప్తు చేసి ఈ సంఘటనకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి
- ◆ మట్టా సునీత కుటుంబానికి న్యాయం చేయాలి ప్రజా సంఘాలు ఆందోళన





**ఉప్పలగుప్తం (నవభూమి):** అంబేద్కర్ కోనసీమ జిల్లా!ఉప్పలగుప్తం మండలం, . యానాం గ్రామం పెదపేటకు చెందిన మట్టా సునీత నకులుడు 22 సం.లు ఎస్సీ మాల అనే అమ్మాయి అమలాపురం మిరియాం డిగ్రీ కళాశాలలో చదువుచూ 2025 మార్చిలో ఫైనల్ ఇయర్ ఎగ్జామ్స్ వ్రాసింది!%ా%. యానాం గ్రామం పెద పేటకు చెందిన ప్రస్తుత ఎంపీటీసీ పెట్ట అప్పారావు సోదరుడు మాజీ ఉపసర్పంచ్ పెట్టా మురళీ క్రిష్ణ తండ్రి వెంకట్రావు 40 సం. లు అనే అతను మట్టా సునీతను ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని నమ్మించి వెంటపడి వేధించాడు!గత 8 సంవత్సరాలుగా శరీరకంగా అనుభవించి, అతను కోర్కెలు తీర్చుకుని 5 సంవత్సరాల క్రితం పెళ్లిచేసుకోమని అడిగితే అప్పటికే అంబాజీపేట మండలం పశుపెల్ల గ్రామానికి చెందిన ఒక అమ్మాయిని ప్రేమించి, గుడిలో ప్రేమ వివాహం చేసుకుని ఇంటికి తీసుకువచ్చాడు!అది చుసిన సునీత మురళీ క్రిష్ణ మోసం చేసాడని గ్రహించి అతనితో మాట్లాడడం మానేసి దూరంగా ఉంటోంది! ఒక ప్రక్క పెళ్లి చేసుకుని ఇంట్లో భార్య వున్నా మురళీ క్రిష్ణ సునీతను వదలకుండా రోజూ మిరియాం కాలేజీ వద్దకు వచ్చి వేధించేవాడు సునీతకు న్యాయం చేస్తానని నమ్మించి నమ్మకం కలిగేలా మాయమాటలు చెప్పి సునీతను రోజూ వెంబడించి నువ్వు లేకపోతే నేను చచ్చిపోతానని బెదిరించి సునీతకు మార్చి నెలలో సెల్ ఫోన్ పంపించి అప్పటినుండి సునీతతో మంచిగా మాట్లాడుతున్నట్టుగా నటించి సునీత ఆత్మ హత్య చేసుకునేలా ప్రేరిపించాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు!ది 25.5.2025 తేదీన 5 గంటల సమయంలో ఎవరూ లేని సమయంలో సునీతకు ఫోన్ చేసి చచ్చిపోవాలని ప్రేరేపించాడని కుటుంభ సభ్యులు వాపోతున్నారు!పెట్టా మురళీ క్రిష్ణ కు ఇది కొత్త కాదని అనేక మంది ఆడపిల్లలను ప్రేమించి, పెళ్లి చేసుకుంటానని నమ్మించి గర్భవతిని చేసి వదిలేసాడని ప్రస్తుతం కోర్ట్ లో కేసులు పెండింగ్‌లో ఉన్నాయని!ప్రజా సంఘాలు మండిపడ్డాయి! ఈరోజు అమలాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో మార్చురీలో వున్న మట్టా సునీత మృత దేహాన్ని దళిత బహుజన మహిళా శక్తి కన్వీనర్ కొంకి రాజామణి, రాష్ట్ర పిడిఎస్ఉపాధ్యక్షులు రేవు తిరుపతి రావు సందర్శించి నిజ నిర్ధారణ చేసారు! మృతురాలు సునీతకు న్యాయం చేయాలని పెట్టా మురళీ క్రిష్ణ లాంటివాళ్ళను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు!. యానాం పెద పేట లో 5 సంవత్సరాలు క్రితం ఒక యువతిని ప్రేమించి, శారీరకంగా అనుభవించి, గర్భవతిని చేసి వదిలేసాడన్నారు!డబ్బు అధికార మదంతో గతంలో అల్లవరం మండలం దేవగుప్తంలో మైనర్ బాలికను శారీరకంగా అనుభవించి అత్యాచారం చేసిన కేసులో రూ 8 లక్షలు ఇచ్చి కేసునుండి తప్పించుకున్నాడని అన్నారు! ఆడపిల్లల జీవితాలతో చెలగాటం ఆడుతున్న కామాంధుడు పెట్టా మురళీ క్రిష్ణను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు!

### కడపలో తొలిసారిగా జరిగే టీడీపీ రాష్ట్రమహానాడుకు

# పెద్ద ఎత్తున తరలి రండి

- ◆ పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నియోజవర్గ కార్యకర్తలకు పిలుపు



**అనంత పురం మే 26 నవభూమి :** కడపలో తొలిసారిగా ఈనెల 27, 28, 29 న జరిగే టిడిపి రాష్ట్ర మహానాడు పండుగకు టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు నియోజవర్గ టీడీపీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈనెల 29న రాష్ట్ర మహానాడు పండుగకు లక్షలాదిమంది కార్యకర్తలు పుట్టపర్తి నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున తరలిరావాలని అందుకు అవసరమయ్యే వాహనాల ఏర్పాట్లను నియోజకవర్గంలోని ఆయా మండల నాయకులు కార్యకర్తలతో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేకంగా చర్చించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి మహానాడు పండుగను ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ఈసారి తొలిసారిగా రాయలసీమలోని కడపలో కనీవినీ ఎరుగని రీతిలో ఈనెల 27, 28 ,29 తేదీల్లో రాష్ట్ర టీడీపీ మహానాడు పండుగను అత్యంత ఘనంగా నిర్వహిస్తోందని పేర్కొన్నారు. చివర రోజైనా 29న మహానాడులో కార్యకర్తలతో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశామని ఆ కార్యక్రమానికి పెద్ద ఎత్తున పుట్టపర్తి నియోజకవర్గం నుంచి నాయకులు,కార్యకర్తలు తరలిరావాలని కోరారు. నియోజకవర్గంలోని పుట్టపర్తి కొత్తచెరువు బుక్కపట్నం నల్లమాడ ఓడి చెరువు అమడ గూరు , పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని నాయకులు కార్యకర్తలు రాష్ట్ర మహానాడు కు హాజరయ్యేందుకు ప్రత్యేకంగా వాహనాలను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఆయా ప్రాంతాలకు వేర్వేరుగా బస్సులు ఏర్పాటు చేసి వారికి ఆహారం, నీరు, తోపాటు మహానాడు వద్ద బస చేయడానికి వసతి సౌకర్యాలు కూడా కల్పించినట్లు మాజీ మంత్రి తెలిపారు. రాష్ట్ర మహానాడుకు నియోజకవర్గం నుంచి హాజరయ్యే కార్యకర్తలు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అందరినీ సమన్వయం చేసుకొనే విధంగా ఆయా మండల పార్టీ కన్వీనర్లు ,సీనియర్ నాయకులతో పాటు మండలాల వారిగా పుట్టపర్తిఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి కోఆర్డినేటర్లను ఏర్పాటు చేశామని తెలిపారు. నియోజకవర్గం నుంచి కడప మహానాడుకు హాజరయ్యే టిడిపి కార్యకర్తలు వారికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాల్లో ఎంతో సురక్షితంగా రాష్ట్ర మహానాడు పండుగకు హాజరై తిరిగి ఇంటికి ఎంతో క్షేమంగా చేరాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు కార్యకర్తలకు సూచించారు. అనంతరం సోమవారం సాయంత్రం 4 గంటలకు అనంతపురం నుంచి పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు పుట్టపర్తి నియోజకవర్గానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు కడప లో నిర్వహించే రాష్ట్ర మహానాడుకు తరలి వెళ్లారు.

# గొరిపర్తి హరికృష్ణ తృతీయ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

### అందించనున్న గొరిపర్తి వెంకట రామకృష్ణ అమ్మ సోషల్ థాట్ పౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వృద్ధులకు ఆర్థిక సహాయం





**దెందులూరు మే 26 నవభూమి :** దెందులూరు మండలం కొవ్వలి గ్రామానికి చెందిన గొరిపర్తి హరికృష్ణ జ్ఞాపకార్థం తృతీయ వర్ధంతి సందర్భంగా వారి కుమారులు కుటుంబ సభ్యులు గొరిపర్తి వెంకట రామకృష్ణ ఆధ్వర్యంలో జూన్ రెండవ తేదీ సాయంత్రం 5 గంటలకు దెందులూరు మండలం కొవ్వలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలోని యాదవ్ నగర్ కమిటీ హాల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల అవార్డులను, వృద్ధులకు ఆర్థిక భరోసా కల్పించే విధంగా ఆర్థిక సహాయాన్ని అందించే కార్యక్రమం నిర్వహిస్తున్నామని గొరిపర్తి వెంకట రామకృష్ణ తెలిపారు. అమ్మ సోషల్ థాట్ పౌండేషన్ చైర్మన్ కట్టా సత్యనారాయణ ఆధ్వర్యంలో విద్యార్థులకు వృద్ధులకు ప్రతిభా పురస్కారం అవార్డులను ఏలూరు సి.ఆర్.రెడ్డి విద్యాసంస్థల కార్యదర్శి మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ డాక్టర్ ఎం.బి.ఎస్.వి ప్రసాద్ మరియు దెందులూరు మండల విద్యాశాఖ అధికారి శర్మ ,మానవతా విద్యా నిధి కమిటీ చైర్మన్ అలపాటి నాగేశ్వరరావు కొవ్వలి జిల్లా పరిషత్ హై స్కూల్ హెచ్ఎం ఎస్ ఎల్ ఎన్‌విశర్మ తోపాటు పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని కార్యక్రమ నిర్వాహకులు గొరిపర్తి వెంకట రామకృష్ణ తెలిపారు.

# కూటమి ప్రభుత్వంలో కక్ష సాధింపు రాజకీయాలు

### మాజీ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి అరెస్ట్ దారుణం

### వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి



**అనంతపురం బ్యూరో మే 26 : నవభూమి :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కక్షసాధింపు రాజకీయాలు ఎక్కువయ్యాయని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. మాజీ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి అరెస్ట్‌పై ఆయన స్పందించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్‌కు తెర లేపుతున్నారని, అందులో భాగంగానే మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని అరెస్టు చేశారన్నారు. అధికారం ఉందని అక్రమ కేసులు పెడుతూ పాలనను గాలికొదిలేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని పట్టించుకోకుండా, యథేచ్ఛగా రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారన్నారు. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు, రిటైర్డ్ అధికారులందరినీ అరెస్ట్ చేస్తున్నారు. అక్రమ కేసులకు ఎవరూ భయపడేది లేదని, రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితి ఉంటుందన్నారు. అక్రమ అరెస్టులు, కేసులపై న్యాయ పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

# నెల్లూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని మర్యాదగా పూర్వకంగా కలిసిన 104 బృందం





**నెల్లూరు,మే 26,(నవభూమి)::** 104 నిర్వహణ సంస్థ భవ్య కంపెనీకి సంబంధిత ప్రతినిధులు సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుజాతని మర్యాదపూర్వకంగా కలిశారు .వైద్య సేవలకు సంబంధించి పలు సమస్యలపై చర్చించి.. పలు సూచనలు అందజేశారు. మొబైల్ మెడికల్ యూనిట్ ని సందర్శించి.. రోగులు, సిబ్బందితో మాట్లాడి 104 వైద్య సేవలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో 104 రీజనల్ మేనేజర్ ఖలీమ్,104 జిల్లా మేనేజర్ బి వెంకటరెడ్డి,మస్తాన్ బాబు,అఖిల్,రాజశేఖర్,104 సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# కడప మహానాడుకి ఎమ్మెల్యే వేగేశన రూ.10 లక్షల విరాళం



**బాపట్ల - నవభూమి :** కడప లో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ పసుపు పండుగ మహానాడు 2025 కి బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ 10 లక్షలు రూపాయలు విరాలాన్ని చెక్కు రూపంలో రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అందచేశారు ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ అధికారం లోకి వచ్చిన తర్వాత జరిగే మొట్ట మొదటి మహానాడు ని తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఏర్పాట్లు చేస్తుందని అన్నారు రాష్ట్ర నలుమూలల నుండి కడప వచ్చే వారికి బస,భోజన ఏర్పాటు లో ?ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలియచేసారు.

# రంగబోలుగెడ్డలో అక్రమ తవ్వకాలు

**కశింకోట-నవభూమి :**మండలంలోని ఉగ్గినపాలెం రెవెన్యూ పరిధి రంగబోలుగెడ్డలో అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి. పంట భూములను మెరకుచేసుకునే పేరుతో మట్టిని తరలించుకుపోయి ఇళ్ల పునాదులు, ఖాళీ స్థలాలను ఎత్తు చేయడానికి వినియోగిస్తున్నారు. రంగబోలుగెడ్డలో ఒక ఎక్స్‌కవేటర్‌తో మట్టి తవ్వి, ట్రాక్టర్లతో రవాణా చేస్తున్నారు.మినీ రిజర్వాయర్లు, చెక్ డ్యామ్‌లు, ఉపాధి హామీ పథకం కింద కూలీలు మట్టి తవ్వకం చేయని సాగునీటి చెరువుల్లో పేరుకుపోయిన మట్టిని, రైతులు తమ పొలాల్లో వినియోగించుకోవడానికి ఇరిగేషన్ అధికారుల అనుమతితో తవ్వి తీసుకెళ్లవచ్చని ప్రభుత్వం ఇటీవల అనుమతి ఇచ్చింది. దీనిని అడ్డంపెట్టుకుని కొంతమంది వ్యక్తులు మట్టిని అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. కశింకోట మండలం ఉగ్గినపాలెం రెవెన్యూ పరిధిలో కొత్తపల్లి బుచ్చెయ్యపేట వద్ద రంగుబోలు గెడ్డలో ఎక్స్‌కవేటర్ సహాయంతో మట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. ఐదు ట్రాక్టర్లను ఏర్పాటు చేసుకుని గెడ్డ నుంచి మట్టిని తరలించుకుపోతున్నారు. చెక్ డ్యామ్‌కు అతి చేరువలో భారీ గొయ్యి పడేలా మట్టిని తవ్వేశారు. దీనివల్ల చెక్ డ్యామ్‌కు ముప్పు ఏర్పడింది. గెడ్డలో చెక్ డ్యామ్ వద్ద మట్టి తవ్వకాలపై అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించడంలేదని రైతులు ఆరోపిస్తున్నారు. కాగా



రంగబోలు గెడ్డలో మట్టి తవ్వకాలపై జలవనరుల శాఖ ఏఈ అమూల్యకు 'ఆంధ్రజ్యోతి' ఫోన్ చేసి వివరణ కోరగా.. గెడ్డలో మట్టి తవ్వకాల కోసం ఎవరూ దరఖాస్తు చేసుకోలేదని, అనుమతులు సైతం ఇవ్వలేదని స్పష్టం చేశారు.

## పట్టుచీర క్రికెట్ టోర్నమెంట్ విజేత నారాయణరావుపేట





**ఎటపాక నవభూమి :**జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టుచీర గ్రామం లో గత నెల 26-04-2025 నాడు మొదలయినా క్రికెట్ టోర్నమెంట్, 26-05-2025 నా ఫైనల్ మ్యాచ్ నారాయణరావు పేట బండారిగూడెం మధ్య జరిగింది. ఈ మ్యాచ్ లో విన్నర్ గా నారాయణరావు పేట నిలవగా, రన్నర్ప్ గా బండారిగూడెం నిలిచింది. ఈ టోర్నమెంట్ కి జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ నుంచి విన్నర్ టీం కి 25వేల రూపాయలు, రన్నర్ టీం కి 15000 చారిటబుల్ ట్రస్ట్ నుంచి అందించడం జరిగింది. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 48 టీమ్స్ పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో పంచాయతీ పెద్దలు కణితి మధు, ఉండేటి రమేష్, పెనుబల్లి సీతయ్య, తెల్లం సత్యం, తెల్లం శ్రీను. వాసంశెట్టి రామకృష్ణ, బాదావత్ స్వామి శ్రీను, టోర్నీ మేనేజ్మెంట్ సభ్యులు వాసం రాము, కుర్సం ముత్తయ్య, ధర్మయ్య, బుద్దులు నాగేష్ , జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, గ్రామస్తులు, క్రీడాకారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..


## బాపట్లకు మరో రెండు పార్కులు



**బాపట్ల - నవభూమి :** బాపట్ల పట్టణ సుందరీకరణ లో భాగంగా బాపట్ల పురపాలక సంఘమునకు చెందిన 1,2 వ వార్డు రామకృష్ణా పురం లో గల పురపాలక సంఘ చెరువు విస్తీర్ణం 3 ఎకరాల 39 సెంట్లు, 2.కర్లపాలెం రోడ్డు మార్కెట్ యార్డు ఎదురుగా గల పురపాలక సంఘ స్థలము 1 ఎకర 08 సెంట్ల స్థలములను ఆంధ్రప్రదేశ్ గ్రీన్ కార్పొరేషన్ ప్రతినిధులైన శ్రీకాంత్ ,ప్రజ్ఞ సోమవారం మధ్యాహ్నం మునిసిపల్ కమీషనర్ జి.రఘునాథ రెడ్డి తో కలిసి పరిశీలించారు.సదరు స్థలములను నిరుయోగం కాకుండా పార్కులుగా అభివృద్ధి చేయుటకు తగు సూచనలు జారీ చేసియున్నారు.ఆంధ్రప్రదేశ్ గ్రీన్ కార్పొరేషన్ వారి సహకారం తో బాపట్ల పట్టణమునందు త్వరలోనే 2 నూతన పార్కులు ఏర్పాటు చేయుటకు ఎమ్మెల్యేయే వేగేశన నరేంద్ర వర్మ సూచనాలను అనుసరించి త్వరలోనే అంచనాలు తయారు చేసి తగు వనరుల కొరకు ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామన్నారు.వీరితో మునిసిపల్ ఇంజనీర్ యస్. యస్. ఎస్.కృష్ణారెడ్డి ఉన్నారు.

## మాడుగుల చేరుకున్న సత్య సాయి బాబా ప్రేమరథం

**మాడుగుల మే 26 నవభూమి :**మాడుగుల : సత్య సాయి బాబా ప్రేమ రథం జిల్లా పర్యటన లో భాగంగా సోమవారం మాడుగుల గ్రామానికి చేరుకుంది. వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద స్వామివారి




ప్రేమ రథానికి సత్యసాయి కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రజల దర్శనార్థం గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. అనేకమంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షులు కే అప్పలనాయుడు ఆధ్వర్యంలో జిల్లాలు విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంకొల్లులో టీడీపీ శ్రేణుల ఆనందోత్సాహం

### పర్చూరు రోడ్డు నిధుల విడుదల పట్ల హర్షం

**పర్చూరు, మే 26 (నవభూమి)** పర్చూరు.ఇంకొల్లు రహదారి అభివృద్ధికి రూ. 23.88 కోట్ల నిధులు మంజూరు కావడంతో టీడీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఈ రహదారి పాడైపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చర్యలు తీసుకోవడం పట్ల కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు. చెరిపాడు, కారంచేడు, ఇంకొల్లు మండలాల నుంచి పెద్ద సంఖ్యలో టీడీపీ శ్రేణులు వాహన ర్యాలీగా వంకాయలపాడు%-%పూసపాడు బ్రిడ్జి వరకు చేరుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రోడ్లు భవనాల శాఖ మంత్రి జనార్దన్ రెడ్డి, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. మిఠాయిలు పంచుకుంటూ, అభివృద్ధి%-%సంక్షేమమే లక్ష్యమంటూ నినాదాలు చేశారు. మండల పార్టీ అధ్యక్షులు హనుమంతరావు, శ్రీహరి, షేక్ షంసుద్దీన్, ఇతర నాయకులు మాట్లాడుతూ, రహదారి పనుల కోసం ఎమ్మెల్యే ఏలూరి విశేష కృషి చేశారని, మంత్రిని పలుమార్లు కలిసి నిధుల మంజూరుకు కృషి చేశారని కొనియాడారు. రహదారి పరిస్థితిపై వీడియోలు, ఫోటోలు సమర్పించి తక్షణ చర్యలకు నాయకత్వం వహించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బత్తుల శ్రీనివాసరావు, కాసిం, పేర్ని బాపయ్య, కరణం రమేష్, గోరంట్ల సురేష్, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### జగన్ రెడ్డి ఇలాకాలో

# పసుపు సైన్యం బలం చూపిద్దాం

◆ ప్రతిపక్ష హోదా లేని నాయకుడు జగన్ రెడ్డి.. ఎమ్మెల్యే దగ్గుపాటి ◆ 120బస్సులు, వంద వాహనాలతో మహానాడుకు వెళ్దాం





**అనంతపురం మే 26 నవభూమి :**ప్రతిపక్ష హోదా లేకపోయినా.. ప్రతిపక్ష నాయకుడిగా చెప్పుకునే పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డి ఇలాకాలో జరిగే మహానాడు ద్వారా పసుపు సైన్యం బలం ఏంటో చూపిద్దామని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. నేటి నుంచి మూడు రోజుల పాటు జరిగే మహానాడుకి సంబంధించి ఆయన అర్బన్ నియోజకవర్గ నాయకులతో సోమవారం వరుస సమావేశాలు నిర్వహించారు. ఉదయం అర్బన్ టీడీపీ కార్యాలయంలో సమావేశం నిర్వహించగా మధ్యాహ్నం నియోజకవర్గ ముఖ్య నాయకులతో ఆర్.అండ్.బి అతిథి గృహంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహానాడు సమన్వయకర్త ఆకాశాపు స్వామి, జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, నియోజకవర్గ పరిశీలకుడు లక్ష్మీనారాయణ, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ అర్బన్ నియోజకవర్గం మహానాడుకు కేవలం 14గంటల ముందు పిలుపునిస్తే ఆరేడువేల మంది హాజరై దిగ్విజయం చేశారన్నారు. ఇప్పుడు అదే స్ఫూర్తితో జగన్ రెడ్డి ఇలాకాలో జరిగే మహానాడును కూడా విజయవంతం చేద్దామన్నారు. గతంలో విశాఖపట్నంలో మహానాడు జరగడం వలన చాలా మంది వెళ్లలేకపోయారని ఈసారి మనకు దగ్గర్లో ఉన్న కడపలో మహానాడు జరుగుతున్నందున నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తు హాజరు కావాలన్నారు. ఇందుకోసం 120బస్సులు, వంద వరకు కార్లు, ఇతర వాహనాలు ఏర్పాటు చేశామన్నారు. అలాగే 8వేల మంది వరకు వచ్చేలా ప్రణాళికలు చేసినట్టు చెప్పారు. మహానాడుకు హాజరయ్యే కార్యకర్తలు, నాయకులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు గదులు, భోజన సౌకర్యం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈనెల 27, 28తేదీల్లో ముఖ్యనాయకుల సమావేశాలు మాత్రమే ఉంటాయన్నారు. కాబట్టి డివిజన్ లో కీలక నాయకులు, పార్టీ పదవుల్లో ఉండే నాయకులు మాత్రమే హాజరు కావాలన్నారు. ఈ నెల 29న మాత్రం ప్రతి కార్యకర్త ఈ కార్యక్రమానికి రావాలన్నారు. మహానాడుకు వెళ్లే ప్రతి కార్యకర్త మెడలో టిడిపి సభ్యత్వ కార్డు ఉండాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని దగ్గుపాటి అన్నారు. మరోవైపు మహానాడు నియోజకవర్గ సమన్వయకర్త ఆకాశపు స్వామి, నియోజకవర్గ పరిశీలకు లక్ష్మీనారాయణలు మాట్లాడుతూ అర్బన్ నియోజకవర్గంలోని 50డివిజన్లు, నాలుగు పంచాయతీల నుంచి కార్యకర్తలు మహానాడులో భాగస్వామ్యం కావాలన్నారు. పార్టీ ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలిస్తోందని ఇక్కడ ఎవరు బాగా పని చేస్తారో భవిష్యత్ వారికి గుర్తింపు ఉంటుందని వారు స్పష్టం చేశారు.

### స్వయం సహాయక గ్రూపులకు

# బ్యాంకు రుణాలు మంజూరు చేయాలి

**బాపట్ల-నవభూమి :** ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన పథకము అమలులో స్వయం సహాయక గ్రూపులకు బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి బ్యాంకర్లకు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బ్యాంకులతో సమీక్ష నిర్వహించారు.ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన లక్ష్యాలను పూర్తి చేయుటకు బ్యాంకులు రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. దిగువ , మధ్య తరగతి నివాస వినియోగదారుల ప్రయోజనం కోసం ఈ పథకమును 13 ఫిబ్రవరి 2024 న భారత ప్రధాని ప్రవేశ పెట్టారని ఆయన తెలిపారు. ఈ పథకం కింద దేశవ్యాప్తంగా 75 వేల 021 కోట్ల రూపాయలు నిధులు కేటాయించారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు 2 కిలో వాట్స్ చొప్పున ఉచితంగా సోలార్ సిస్టం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వీరి ఇంటిపై సోలార్ సిస్టం ఏర్పాటుకు సంబంధించి స్థలం ఇచ్చినందుకు వారికి గవర్నమెంట్ కొంత మొత్తం చెల్లిస్తుందని ఆయన తెలిపారు. ఈ పథకాన్ని రాష్ట్ర మొత్తం అమలు చేయుటకు ముఖ్యమంత్రి లక్ష్యాలను నిర్దేశించారని ఆయన తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 10 వేల కుటుంబాలకు సోలార్ సిస్టం ఏర్పాటు చేయాలని నిర్దేశించారన్నారు. బాపట్ల జిల్లాకు 60 వేల కుటుంబాలకు సోలార్ సిస్టం ఏర్పాటు చేయుటకు నిర్దేశించారని ఆయన తెలిపారు. వీటిని 2027 సంవత్సరం నాటికి పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలో డిసెంబర్ నాటికి 47 వేల కనెక్షన్లు ఏర్పాటుకు లక్ష్యాలను నిర్దేశించడమైనదని తెలిపారు. జిల్లాలో ఈ లక్ష్యాలను చేరుకోవడానికి స్వయం సహాయక గ్రూపు సభ్యుల కుటుంబాలకు సోలార్ సిస్టం ఏర్పాటుకు చర్యలు తీసుకోవడమైనదని ఆయన అన్నారు. ప్రతి ఇంటికి 3



జిల్లా కలెక్టర్ వెంకట మురళి

కిలో వాట్ సోలార్ ప్లేట్లు అమర్చుటకు నిర్ణయించడమైనదని ఆయన తెలిపారు. ఈ సోలార్ ప్లేట్ల అమర్చుటకు మొత్తం 2 లక్షల పదివేలు ఖర్చు అవుతుందని, అందులో 78 వేల రూపాయలు సబ్సిడీ కింద వస్తుందని, ఇందుకు లబ్ధిదారులు 20 వేలు చెల్లించాలని ఆయన తెలిపారు. ఇవి పోను బ్యాంకర్లు లోన్ కింద లక్ష 2 వేలు రుణం మంజూరు చేయాలన్నారు. ఈ పథకం కు సంబంధించి ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ మొదలు పెట్టడం జరిగిందన్నారు. దరఖాస్తు దారులు చెల్లించవలసిన 20 వేల రూపాయలను చెల్లించుటకు చర్యలు తీసుకోవడమైనదని ఆయన తెలిపారు. ఆన్లైన్లో దరఖాస్తు వచ్చిన తరువాత వాటిని తిరస్కరించకుండా లోన్లు మంజూరు చేయాలని ఆయన బ్యాంకర్స్ కు సూచించారు. స్వయం సహాయక గ్రూపుల నుండి లోన్ రికవరీ మొత్తం చెల్లించే బాధ్యత మాదేనని ఆయన బ్యాంకులకు భరోసా ఇచ్చారు. లోన్ మంజూరు విషయంలో బ్యాంకు సిబ్బందికి సూచనలు చేయాలని ఆయన బ్యాంకర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె శ్రీనివాసరావు, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్. ఈ ఆంజనేయులు, ఎల్ డి యం శివకృష్ణ, బ్యాంకు మేనేజర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక చెత్త నిర్మూలన కార్యక్రమాలు చేపట్టండి

◆ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్

**నెల్లూరు,మే 26,(నవభూమి)::**నెల్లూరు జిల్లాలోని గ్రామాల ప్రవేశాలలో పేరుకుపోయిన చెత్తను తొలగించేందుకు ప్రతి శుక్రవారం ప్రత్యేక చెత్త నిర్మూలన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో పిజిఆర్ఎస్ అర్జీలు,ఉపాధిహామీ,హౌసింగ్,పిఎం సూర్యఘర్ యోజన పథకం,పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్, యోగాంధ్ర మొదల్గైన అంశాలపై సబ్‌కలెక్టరు, ఆర్డీవోలు,మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడీవోలు, తహశీల్దార్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్‌లో పరిష్కరించిన అర్జీలపై అర్జీదారుల నుంచి అభిప్రాయాలు తెలుసుకోవాలన్నారు. అలాగే అర్జీల ఆడిటింగ్‌ను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు.ఉపాధిహామీ పనుల వేగం పెంచాలని,ప్రతివారం కనీసం 70శాతం తగ్గకుండా పనులు జరిగేలా ఎంపిడివోలు,ఎపివోలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.చాలా మండలాలు ఉపాధి పనుల కల్పనలో వెనుకబడి వున్నాయని, అవసరమైన ప్రతి ఒక్కరికి పని కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నదన్నారు.అలాగే ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు యంపిడిఓలు ప్రతి వారం సమీక్షలు నిర్వహించాలన్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,వార్డు అమెనిటీస్ సెక్రటరీలతో కలసి క్షేత్రస్థాయిలో పర్యటించి ఆర్ సి దశలో ఉన్న నిర్మాణాలను పూర్తిచేసేలా కృషి చేయాలన్నారు. అలాగే గ్రామాల్లో మంజూరైన కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలన్నారు.జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం నాడు ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించడానికి చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా జిల్లాలోని గ్రామాల ప్రవేశాలలో పేరుకుపోయిన చెత్తను తొలగించేందుకు ప్రతి శుక్రవారం ప్రత్యేక చెత్త నిర్మూలన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో చెత్తను తొలగించడానికి ముందు, ఆ తర్వాత ఫోటోలు తీసి సంబంధిత అధికారులకు అదే రోజు రాత్రికి పంపాలన్నారు. సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. అలాగే గిరిజనులకు ఆధార్ కార్డులు మంజూరు చేసేందుకు ప్రత్యేక ఆధార్ క్యాంపులు ఈ వారం అల్లూరు,మర్రిపాడు మండలాల్లో నిర్వహిస్తున్నామని ఆయా మండలాలలోని ప్రతి ఒక్క గిరిజన కుటుంబానికి ఆధార్ కార్డు అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.పిఎం సూర్యఘర్ యోజన పథకంలో ప్రభుత్వ ఉద్యోగులకు కూడా సబ్సిడీ ఉంటుందని, సొంత ఇల్లు కలిగిన ప్రతి ఒక్క ప్రభుత్వ సిబ్బంది పథకం ప్రయోజనాలు పొంది మరింతమందికి ఆదర్శంగా నిలవాలన్నారు. అదేవిధంగా పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై నిరంతరం ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందన్నారు. నెగిటివ్ ఫీడ్ బ్యాక్ వచ్చిన అంశాలను సరిదిద్దుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ఆర్టీసీ బస్టాండ్, డిపోలలో పరిశుభ్ర వాతావరణం, త్రాగునీటి సౌకర్యం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములయ్యే విధంగా రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలన్నారు.సచివాలయ సిబ్బంది అందరూ రిజిస్ట్రేషన్ పూర్తి చేసి మరింత మంది రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు ప్రోత్సహించాలన్నారు. మండల స్థాయిలో రెండు లేదా మూడు ప్రదేశాలను గుర్తించి కనీసం 50 మందితో శిక్షణ ఇచ్చే విధంగా చూడాలన్నారు.ఆరోగ్యకర జీవితానికి ఆలంబనగా ప్రతి ఒక్కరూ యోగాను తమ జీవితాల్లో భాగం చేసుకునే విధంగా అవగాహన కలిగించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో జాయింట్ కలెక్టర్ కార్తీక్,డిఆర్వో ఉదయభాస్కర్,మున్సిపల్ కమిషనర్ నందన్,జడ్పీ సీఈవో విద్యారమ,డిపిఓ శ్రీధర్ రెడ్డి,హౌసింగ్,డ్వామా పిడిలు వేణుగోపాల్, గంగా భవాని,విద్యుత్, ఆర్డబ్ల్యూఎస్ శాఖల ఎస్ఈలు విజయన్, వెంకటరమణ,తదితరులు పాల్గొన్నారు.




## మహానాడుకు భారీగా టీడీపీ నాయకులు తరలిరండి

### వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ అరికట్ల జనార్దన్ నాయుడు



**మర్రిపాడు-నవభూమి న్యూస్ :**మహానాడు సందర్భంగా రాష్ట్ర ధర్మదాయ దేవదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ మాజీ మండలాధ్యక్షులు శాఖమూరి నారాయణ నివాసంలో మహానాడు ఏర్పాట్లపై మండలాధ్యక్షులు దేవరాల గంగాధర్ యాదవ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. అనంతరం ఆయన ఆత్మకూరు మార్కెటింగ్ కమిటీ చైర్మన్ అరికట్ల జనార్ధన్ నాయుడు, మాజీ మండల అధ్యక్షుడు నారాయణ, మాజీ సొసైటీ చైర్మన్ చిన్నారెడ్డి, అల్లం పాడు సర్పంచ్ తాతి రెడ్డి వీరారెడ్డి లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఇరువురు మండలాధ్యక్షులను సన్మానించా రు. ఆయన వెంట మండల ప్రధాన కార్యదర్శి భూమా నారాయణరెడ్డి సన్నువారి పల్లి టీడీపీ యువ నాయకుడు గుమ్మా రవీంద్రారెడ్డి టిడిపి నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను చట్టపరిధిలో విచారించి పరిష్కరించాలి

### చీరాల డిఎస్పీ ఎమ్.డి.మోయిన్




**బాపట్ల-నవభూమి :**ఫిర్యాదులను చట్టపరిధిలో విచారించి పరిష్కరించాలని చీరాల డిఎస్పీ ఎమ్.డి.మోయిన్ తెలిపారు. సోమవారం బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు సోమవారం చీరాల డిఎస్పీ ఎమ్.డి.మోయిన్ నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీ దారుల వ్రాతపూర్వక అర్జీలను డిఎస్పీ మోయిన్ స్వీకరించారు. వారితో ముఖాముఖీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను చట్టపరిధిలో పరిష్కరిస్తామని అర్జీదారులకు భరోసా కల్పించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులను చట్టపరిధిలో విచారించి పరిష్కరించాలని సంబంధిత పోలీస్ అధికారులకు సూచించారు. కుటుంబ కలహాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీల మోసాలు ఇతర పలు సమస్యల పై 59 అర్జీలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిజిఆర్ఎస్ సెల్ ఎస్ఐ శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డీలర్లు సమయపాలన పాటించండి

### తాసిల్దార్ సివి అనిల్ కుమార్



**పెద్దపంజాణి నవభూమి న్యూస్ మే 26 :**పెద్దపంజాణి మండలంలోని అన్ని ప్రభుత్వ చౌకధరల దుకాణాల ద్వారా అర్హులైన పేదలకు అందించే రేషన్ బియ్యం పంపిణీలో డీలర్లు సమయపాలన పాటించాలని మండల తహసిల్దార్ సి ఎస్ అనిల్ కుమార్ రేషన్ డీలర్లను ఆదేశించారు. సోమవారం మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో మండలంలో డీలర్లతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రభుత్వం చౌకధరల దుకాణాల ద్వారా అర్హులైన పేదలకు అందించే రేషన్ బియ్యం పంపిణీలో డీలర్లు సమయపాలన పాటించాలని అన్నారు.పేదల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం చౌక ధరల దుకాణాల ద్వారా రేషన్ బియ్యం అందిస్తోందని,డీలర్లు ప్రభుత్వం నిర్దేశించిన సమయాల్లో రేషన్ షాపు తెరిచి ఉంచి పంపిణీ చేయాలని అన్నారు.ప్రతీ నెల 1వ తేదీ 15వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు,సాయంత్రం 4 గంటల నుంచి 8 గంటల వరకు లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేయాలని,అలాగే దుకాణాల్లో రేషన్‌డీలర్ పేరు, మొబైల్ నెంబర్,స్టాక్ పంపిణీ వివరాలతో బోర్డులు నిర్వహించాలని, చౌకధరల దుకాణం చిరునామా తెలిసేలా బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. డిజిబిలిటీ వృద్ధులు వికలాంగులకు వారి ఇంటి వద్దనే నిత్యవసర వస్తువులను ఇవ్వాలన్నారు.లబ్ధిదారులకు ఇబ్బందులు తలెత్తకుండా బియ్యం పంపిణీ ప్రక్రియ చేపట్టాలని డిప్యూటీ తహసిల్దార్ యుగేష్ రెడ్డి తెలిపారు. మొదటగా వారి షాపులోని కార్డుదారులకు పంపిణీ చేసి తర్వాత పోర్టబిలిటీ కార్డులకు వేయాలని రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాకేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలంలోని రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## మహానాడును విజయవంతం చేయాలి

### బాపట్ల పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి ఆదే వంశీ

**బాపట్ల-నవభూమి:**కడపలో జరిగే మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బాపట్ల పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి ఆదే వంశీ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 27 నుండి 29 వరకు కడపలో జరుగునున్న మహానాడు కార్యక్రమానికి ఎమ్మెల్యే వేగేశన



నరేంద్ర వర్మ సారథ్యంలో బాపట్ల నియోజకవర్గం నుండి టీడీపీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు భారీ సంఖ్యలో తరలివెళ్లి మహానాడును జయప్రదం చేద్దామని కొలసాని రాము కోరారు.


# ప్రభుత్వ భూమి కబ్జా



**సబ్బవరం-నవభూమి** :మండలంలోని బాటజంగాలపాలెంలో ప్రభుత్వ భూములకు రక్షణ లేకుండా పోయింది. మూడేళ్ల క్రితం సుమారు రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని ఓ వ్యక్తి ఆక్రమించుకోగా.. పత్రికల్లో కథనాలు రావడంతో రెవెన్యూ అధికారులు స్పందించారు. భూమిని స్వాధీనం చేసుకుని, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. మళ్లీ ఇటీవల ఈ భూమిని ఆక్రమించి, అందులో వున్న యూకలిప్టస్ తోటను ఆమేశాడు. అంతేకాక భూమిని చదును చేశాడు. ఇంతవరకు అధికారులు పట్టించుకోలేదు. ఇందుకు సంబంధించి వివరాలిలా వున్నాయి.మండలంలోని బాటజంగాలపాలెంలో రెవెన్యూ పరిధి సర్వే నంబరు 195లో 5.5 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూమి మధ్యలో నుంచి కోడురు జంక్షన్-నారపాడు రోడ్డు వుంది. అంటే రోడ్డుకు ఇరువైపులా ప్రభుత్వ భూమి ఉంది. పక్కనే వున్న జిరాయితీ భూమిని కొనుగోలు చేసిన వ్యక్తి నాలుగేళ్ల క్రితం సుమారు రెండు ఎకరాల మేర ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నాడు. ప్రభుత్వ భూమిలో అప్పటికే యూకలిప్టస్ తోట వుంది. భూమి చుట్టూ కాంక్రీట్ పోల్స్‌తో ఫెన్సింగ్ వేస్తుండగా స్థానికులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. అయినా రెవెన్యూ అధికారులు స్పందించకపోవడంతో 'ఆంధ్రజ్యోతి'లో 2022 ఆగస్టు 24న 'దర్జాగా ప్రభుత్వ భూమి కబ్జా' శీర్షికతో క?థనం వచ్చింది. దీంతో స్పందించిన అప్పటి తహసీల్దార్ కె.రమాదేవి ఆదేశాల మేరకు ఆర్‌ఐ రమణ ఫెన్సింగ్ తొలగించి, హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. కాగా ఇటీవల ఆక్రమణదారుడు ప్రభుత్వ భూమిలో రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డును తీసేశాడు.

## గుడివాడ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో కంప్యూటర్లు





**కృష్ణాజిల్లా గుడివాడ 26నవభూమి** :- గుడివాడ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో కంప్యూటర్లు తమ ఇష్టానికి వాడుకుంటున్న ప్రైవేట్ వ్యక్తులు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన దృశ్యాలు. రిజిస్టర్ కార్యాలయాన్ని పట్టిన ప్రైవేట్ వ్యక్తులు. పాస్వర్డ్, డిజిటల్ థంబ్ ఉన్న కంప్యూటర్ను అవినీతి సొమ్ములకు అలవాటు పడి ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో పెడుతున్నారు.. అసలు గుడివాడ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఉద్యోగుల లెక్కేంత..?? ప్రైవేట్ వ్యక్తులతో రిజిస్టర్ కార్యాలయాన్ని నడిపిస్తున్న గుడివాడ ఇద్దరు సబ్ రిజిస్టర్లు.. వారికి ఎలా జీతభత్యాలు చెల్లిస్తున్నారు. అనతి కాలంగా రిజిస్టర్లు ఎందరు అధికారులు మారిన ఆఫీసులో మారని కట్టుబాట్లు. ప్రైవేట్ వ్యక్తులతో నిండిన గుడివాడ సబ్ రిజిస్టర్ కార్యాలయం. వెలి ముద్ర ఆక్సిస్ ఉన్న కంప్యూటర్లు తమ ఇష్టానికి వాడుకుంటున్న ప్రైవేట్ వ్యక్తులు. కొడాలి నాని అత్యంత ఆప్తుడు చంద్రల రాంబాబు కుమారుడు ఇప్పటికి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఎంత చెప్తే అంతే అన్నట్లు. లెక్కకు మాత్రం ప్రభుత్వ ఉద్యోగులు 7,8 మంది ఉంటే ప్రైవేట్ వ్యక్తులు మాత్రం 10ల సంఖ్యలో వున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు చేతుల్లో వుండలిసిన కంప్యూటర్లు ప్రైవేట్ వ్యక్తులు వినియోగించుకోవడం గమనార్హం.. రిజిస్ట్రేషన్ల మీద వచ్చే రాబడి శ్రద్ధ తప్ప కార్యాలయంలో ఎం జరుగుతుందో పట్టించుకోని రిజిస్టర్లు.. ప్రభుత్వానికి వచ్చే నెల ఆదాయం రిజిస్టర్ వచ్చే మూడు రోజులు ఆదాయం ఒక్కటే అని గోడలు గోల పెడుతున్నాయి.. గతంలో కొన్ని పత్రికల్లో ఇదే సమస్యపై పలుమార్లు వార్తలు వచ్చిన మారని గుడివాడ సబ్ రిజిస్టర్ కార్యాలయం తీరు. ప్రైవేట్ వ్యక్తులపై ఉన్నత అధికారులు తొలగించి గుడివాడ కక్షిదారుల విముక్తుల చేస్తారో లేదో చూడలిసి ఉంది..

## మహానాడుకు కదులుతున్న శ్రేణులు

**ఒంగోలు-నవభూమి** :కడపలో జరగనున్న తెలుగుదేశం పార్టీ మహానాడుకు జిల్లా నుంచి ఆపార్టీ శ్రేణులు పెద్దఎత్తున తరలివెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఈనెల 27నుంచి 29 వరకూ మూడు రోజులపాటు మహానాడు నిర్వహిస్తున్న విషయం విదితమే. తొలి రెండు రోజులు ప్రతినిధుల సభ, మూడోరోజైన ఈనెల 29న ముగింపు సందర్భంగా భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నారు. సాధారణంగా మహానాడు ఎక్కడ జరిగినా టీడీపీ శ్రేణులు జిల్లా నుంచి పెద్దసంఖ్యలోనే హాజరవుతుంటారు. ఈసారి కడపలో ఏర్పాటు చేయడంతో మరింత ఎక్కువ సంఖ్యలో వెళ్లనున్నారు.ఏర్పాట్లలో జిల్లా నేతలు తొలి రెండు రోజులు జరిగే ప్రతినిధుల సభకు నియోజకవర్గ, మండల స్థాయి ముఖ్య నాయకులు హాజరు కావాల్సి ఉంది. దీంతో ఎమ్మెల్యేలు, ఆయా నియోజకవర్గాల ఇన్‌చార్జిలు, ఇతర ముఖ్య నాయకులు సోమవారం రాత్రికే కడప నగరానికి చేరుకోనున్నారు. మరోవైపు మహానాడు నిర్వహణకు 19 కమిటీలను ఏర్పాటు చేసిన టీడీపీ అధిష్ఠానం... వాటిలో జిల్లాకు చెందిన పలువురు ముఖ్య నాయకులను నియమించింది. దీంతో ఆ బాధ్యతల్లో ఉన్న కొందరు కడప చేరి ఆయా పనుల్లో నిమగ్నమయ్యారు. జిల్లాకు చెందిన యువనేత, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యను రెండు కమిటీల్లో నియమించగా నాలుగైదు రోజులుగా అక్కడే ఉండి ఏర్పాట్లలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు. కనిగిరి, గిద్దలూరు శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి సోమవారం ఉమ్మడి జిల్లాకు చెందిన రాష్ట్రమంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో కలిసి కడపలోని ఏర్పాట్లలో పాల్గొన్నారు.భారీగా జన సమీకరణ మహానాడు ముగింపు రోజైన 29వ తేదీన కడప శివారులో భారీ బహిరంగ సభను టీడీపీ నిర్వహిస్తోంది. దానికి కూడా జిల్లా నుంచి పార్టీ శ్రేణులు భారీగానే తరలి వెళ్లనున్నారు. కడప జిల్లాకు సమీప ప్రాంతాలుగా జిల్లాలోని కనిగిరి, గిద్దలూరు నియోజకవర్గాలు ఉన్నాయి. ఆ నియోజకవర్గాలతోపాటు అక్కడికి దగ్గరగా ఉండే మార్కాపురం, వైపాలెం, దర్శిల నుంచి కూడా బహిరంగ సభకు భారీగానే జనసమీకరణ జరుగుతోంది. సగటున ఒక్కో నియోజకవర్గం నుంచి 5 వేల నుంచి 7వేల మంది వరకూ బహిరంగ సభకు వెళ్లేలా వాహనాలు, ఇతర ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. తూర్పుప్రాంతంలో ఉన్న ఒంగోలు, కొండపి, సంతనూతలపాడు నియోజకవర్గాల నుంచి ప్రతిని?ధుల సభకు ఒక్కో మండలం నుంచి ఒక బస్సును నాయకులు ఏర్పాటు చేశారు. మరికొందరు సొంత వాహనాల్లో తరలివెళ్లనున్నారు. చివరి రోజు సభకు కూడా ఈ ప్రాంతం నుంచి పెద్ద సంఖ్యలోనే వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు.

## చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

**పొదిలి-నవభూమి** :రేషన్ పంపిణీని తిరిగి రేషన్ డీలర్లకు అప్పగించడంపై మండల డీలర్లు ఆదివారం పొదిలిలో డీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం డీలర్ల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గౌస్ బాషా మాట్లాడుతూ డీలర్లను కాదని జగన్‌రెడ్డి ఇంటింటికీ బియ్యం పంపిణీ వ్యవస్థను తీసుకొచ్చారన్నారు. టీడీపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా పంపిణీ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు చర్యలు చేపట్టడంతోపాటు తిరిగి డీలర్లకు ఆ బాధ్యతను అప్పగించడం హర్షణీయమన్నారు. దీనివలన రాష్ట్ర వ్యాప్తంగా 29వేల మంది డీలర్లకు ప్రయోజనం చేకూరుతుందని ఆనందం వ్యక్తం చేశారు. మాపై నమ్మకంతో తిరిగి అప్పగించడానికి కృషి చేసిన డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి లోకేషకు కృతజ్ఞతలు తెలిపారు. అంతే కాకుండా వాహన ఆపరేటర్లకు ఉచితంగా వాహనాలను వారికే అప్పగించారన్నారు. కార్యక్రమంలో పొదిలి మండల డీలర్ల అధ్యక్షుడు మీగడ ఓబులరెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం, డీలర్లు మట్టా నరసింహారావు, మస్తాన్‌వలి, కాశిరెడ్డి, ఆదిరెడ్డి, నరసారెడ్డి, నారాయణరెడ్డి, నరసింహారెడ్డి, వెంకటేశ్వర్లు, విలేకరి శ్రీను, అనీల్, కాటూరి శ్రీనివారావు, సింహాద్రి పాల్గొన్నారు.



### ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఎసి ఉద్యమానికి ఆల్ ఇండియా ఆదివాసి

# ఎంప్లాయిస్ ఫెడరేషన్ సంపూర్ణ మద్దతు

◆ సెంట్రల్ ఆర్గనైజర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మడివి నెహ్రూ





**చింతూరు నవభూమి న్యూస్** :ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ ఆధ్వర్యంలో, టీఏసిని ఏర్పాటు చేసి, ఏజెన్సీ ఉద్యోగ నియామక చట్టాన్ని చేసి, ఏజెన్సీ ప్రాంత ఉద్యోగాలు స్థానిక ఆదివాసి లేకే కేటాయించాలని, మెగా డీఎస్సీ లో ఏజెన్సీ పోస్టులను మినహాయించి, ప్రత్యేక ఏజెన్సీ డీఎస్సీ ద్వారా నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ గత 13 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఐటీడీఏల వద్ద రిలే నిరాహార దీక్షలతో అవిశ్రాంత ఉద్యమాన్ని కొనసాగిస్తున్న ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ ఉద్యమాలకు ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు సోమవారం సెంట్రల్ ఆర్గనైజర్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మడివి నెహ్రూ, ప్రధాన కార్యదర్శి కారం దారయ్య, జిల్లా సహాయ కార్యదర్శి సోంది ప్రసాద్ చింతూరు ఐటిడిఏ వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని పూల మాలలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చింతూరు ఐ టి డి ఎ పి ఒ అపూర్వ భరత్ ఐ ఎ ఎస్ సందర్శించారు. ఈ సందర్భంగా మడివి నెహ్రూ మాట్లాడుతూ... రాజ్యాంగబద్ధమైన హక్కులను రాజ్యాంగబద్ధంగా సాధించుకునేందుకు ఆదివాసి నవతరం పిడికిలి బిగించిందని, తొలితరం తెలుగుదేశం ప్రభుత్వం ద్వారా ఆదివాసీలకు దక్కిన ఆదివాసి ప్రాంత ఉద్యోగాలు గౌరవ సుప్రీంకోర్టు రాజ్యాంగ విరుద్ధమైన తీర్పు కారణంగా యావత్ ఆదివాసి సమాజం ఆందోళనకు గురైందని, ఆదివాసీలకు ఉద్యోగ హక్కులు అందడం ఎంత ముఖ్యమో తెలుగుదేశం ప్రభుత్వ విధాన నిర్ణయం పునరుద్ధరించడం ఈతరం తెలుగుదేశం ప్రభుత్వానికి అంతే ముఖ్యమని స్పష్టం చేశారు. ఎలక్షన్లలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఏర్పాటు చేశాక ఆలస్యంగానైనా సరే టీఏసిని ఏర్పాటు చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. టిఏసి సభ్యులు ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని నిరూపించుకుంటూ, వెంటనే సమావేశమై ఏజెన్సీ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టాన్ని రూపొందించి, మెగా డీఎస్సీలో ఏజెన్సీ ప్రాంత ఉద్యోగాలను మినహాయించి ప్రత్యేక ఏజెన్సీ డీఎస్సీ ద్వారా స్థానిక ఆదివాసీలతో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కుంజా అనిల్ నేతృత్వంలో ఎటపాక మండల చైర్మెన్ ఆధ్వర్యంలో ఈ దీక్షలు జరిగాయి. వి ఆర్ పురం జడ్ పి టి సి వాల్ల రంగా రెడ్డి, మట్టపల్లి సర్పంచి పిట్టా రామారావు, చింతరేగుపల్లి పెస కమిటీ ఉపాధ్యక్షులు కోటం జయరాజు, ఎ ఎస్ పి సీనియర్ నాయకులు సున్నం కన్నారావు దంపతులు సందర్శించారు. ఈ దీక్షల్లో మడివి సాయి, సోడి అర్జున్, వీసాల శ్రీలక్ష్మి, మడివి నవ్య, కారం చందన సాయి ప్రియ, కుంజా లక్ష్మీ అశ్లేష, మడివి గురుత్వ సమంద సింగ్, తాటి మోక్ష త్రయంబిక, మడివి సూక్ష్మ సరంద సింగ్, కారం జోష్నా సాయి ప్రేమికలు పాల్గొన్నారు.

# పొగాకు కొనుగోలుకు వేగంగా చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి





**బాపట్ల-నవభూమి** :బ్లాక్ బర్లీ పొగాకు పంటను కంపెనీలు వేగంగా కొనుగోలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. సంక్షేమ పథకాల అమలు తీరు, అభివృద్ధి కార్యక్రమాలపై సోమవారం స్థానిక పిజిఆర్ఎస్ హాలులో జిల్లా అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. పొగాకు కొనుగోలులో సమస్యల పరిష్కారం కొరకు పర్చూరులో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పొగాకు రైతుల కొరకు టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులోకి తీసుకురావాలన్నారు. బ్లాక్ బర్లీ పొగాకు సంక్షోభంలో ఉన్నందున ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. పొగాకు కొనుగోలుపై ప్రజా ప్రతినిధుల పర్యవేక్షణ ఉంటుందని, అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పొగాకు కొనుగోలు తర్వాత పంట నిల్వ చేయడానికి అవసరమైన గోదాములు గుర్తించి, సిద్ధంగా ఉంచాలన్నారు. పొగాకు కొనుగోలు ముగిసే వరకు పొగాకు కంపెనీల ప్రతినిధులు, సంబంధిత అధికారులతో వీడియో, టెలి కాన్ఫరెన్స్ లు నిరంతరాయంగా నిర్వహిస్తామన్నారు. మంత్రి సమక్షంలో జరిగిన ఒప్పందాల మేరకు పొగాకు కొనుగోలులు జరగాలన్నారు. అలాగే ధాన్యం సేకరణ వేగం పంజుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటివరకు 33,200 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరగ్గా, ఇంకా 18 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాల్సి ఉందన్నారు.యోగాంధ్ర కార్యక్రమాల లో భాగంగా ఈనెల 27వ తేదీన బాపట్లలోని భావపురి మందిరం ఎదురుగా ఉన్న ప్రధాన రహదారిపై జిల్లా స్థాయి కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ చెప్పారు. జిల్లా అధికారులు, వారి సిబ్బంది మొత్తం హాజరు కావాలన్నారు. అదే మాదిరిగా ఈనెల 31వ తేదీన సూర్యలంక సమీపంలోని అటవీ శాఖ నగర వనంలో భారీ స్థాయిలో యోగాసనాల కార్యక్రమం జరపాలన్నారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాల ద్వారా లబ్ధిదారులకు నేరుగా నగదు పంపిణీ చేసే కార్యక్రమంపై మాట్లాడారు. అవాంతరాలు ఏర్పడకుండా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలు, ధ్రువీకరణ పత్రాలు సేకరించాలన్నారు. ఐ వి ఆర్ యస్ ఫిర్యాదులపై అధికారులు తక్షణమే విచారణ జరపాలన్నారు. 16 రకాల ప్రభుత్వ సేవల గురించి ప్రజల స్పందనపై అధికారులు దృష్టి సారించాలన్నారు. జూన్ 22వ తేదీ తర్వాత గ్రామీణ ప్రాంతాలలోని రహదారుల వెంట చెత్త కనిపించరాదన్నారు. ప్లాస్టిక్ విక్రయాలు, వినియోగంపై ప్రజలకు విస్తృతమైన అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఉప కలెక్టర్ లవన్న, డిఆర్‌డిఎపిడి శ్రీనివాసరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### ఇళ్ల స్థలాల కోసం

# జూన్ 2న మండల కేంద్రాల వద్ద ధర్నా

◆ సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్



**బాపట్ల-నవభూమి** : చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు అధికారం చేపట్టిన తరువాత ఇచ్చిన హామీ మేరకు పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు నివాసయోగ్యమైన నివేశన స్థలాలు ఇవ్వాలని కోరుతూ జూన్ 2వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్నీ మండల కేంద్రాల్లో జరిగే ధర్నాలు విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ పిలునిచ్చారు. సీపీఐ బాపట్ల జిల్లా కార్యాలయంలో సోమవారం సీపీఐ జిల్లా కౌన్సిల్ సమావేశం షేక్ కాలేషాగారి ఖాదర్‌బాషా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జల్లి విల్సన్ మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ఏడాది కాలం గడుస్తున్న నేటికి ఇళ్ల స్థలాలపై స్పష్టత లేదన్నారు. వెంటనే ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు మంజూరు చేయాలన్నారు. అదేవిధంగా గతంలో గ్రామీణ ప్రాంతాలలో సచివాలయంలో ఇచ్చిన అర్జీలపై ప్రశ్నించాలన్నారు. సీపీఐ పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ప్రతి శాఖ ఆధ్వర్యంలో పర్యావరణం పరిరక్షించుట కొరకు గ్రామీణ ప్రాంతాలలో గ్రామ శాఖల వారు మొక్కలు నాటాలన్నారు. పర్యావరణాన్ని రక్షించడం ప్రతి పార్టీ సభ్యులు బాధ్యతగా తీసుకోవాలని కోరారు. జుల్కై 9వ తేదీన జరిగే దేశవాప్త సార్వత్రిక సమ్మెకు మద్దతుగా పార్టీ సభ్యులందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. 11 ఏళ్లుగా దేశాన్ని పాలిస్తున్న మోదీ ప్రభుత్వం ప్రజలకిచ్చిన ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. దేశ ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలు అమలు చేయకుండా పక్కదారి పట్టించే విధంగా ఆపరేషన్ సిందూర్‌తో కాలక్షేపం చేశారన్నారు. దేశ ప్రజలకు మోదీ సర్కార్ ప్రజలకు నష్టం చేకూర్చే చర్యలు చేస్తున్నారన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని తూట్లు పొడుస్తూ గ్రామీణ కూలీలకు పేదలకు పనులు లేకుండా నిధులు దారిమళ్లిస్తున్నారన్నారు. మోదీ సర్కార్ ఇచ్చిన హామీల్లో ఒక్క హామీ కూడా నేరవేర్చలేదని ప్రజల సమస్యలకు పరిష్కారం చూపలేదని విమర్శించారు. రైతు, నిరుద్యోగం, పేదరికం సమస్యలపై కనీసం మాట్లాడలేదని నల్లధనాన్ని కట్టడి చేయలేదన్నారు. విదేశాలలో ఉన్న రూ.70 లక్షల కోట్లు వెనక్కి తీసుకురాలేదన్నారు. బ్యాంకులకు లక్షల కోట్లు ఎగ్గొట్టి విదేశాలకు వెళ్లిన వారికి వత్తాసు పలుకుతున్నారని తెలిపారు. ప్రజల మధ్య చీలిక తెచ్చి మత ప్రాతిపదికన విభజన సృష్టిస్తున్నారని మోదీ సర్కారుపై మండిపడ్డారు. 44 కార్మిక చట్టాల స్థానంలో ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చి సూపర్ సిక్స్ హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా రాష్ట్రంలో ప్రస్తుతం కౌలు రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రధానంగా నల్ల బర్లీ పొగాకు, మిర్చి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై వారికి మద్దతు తెలిపి రైతులు సమీకరించి ఉద్యమం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, జిల్లా కౌన్సిల్ సభ్యులు బత్తుల శామ్యూల్, ఏటగిరి శ్రీనివాసరావు, చిరమల ప్రకాష్, నంబూరి సత్యం, సైకం రాజశేఖర్, రత్నకుమారి, ముస్తాఫా మాస్టర్, మేడా వెంటకరావు, అద్దంకి నాగేశ్వరరావు, మల్లెల ఏసోబు, మేకల వెంకయమ్మ, దొంతిబోయిన వెంకటేశ్వరరెడ్డి, కాగిత ప్రశాంత్‌రాజు, మేకల రమణయ్య, మేకల బిజిలిబాబు, దుండి కనకారెడ్డి, రాజా రెడ్డి, శ్రీనివాస రెడ్డి, ముస్తఫా, ముత్తిరెడ్డి నాగేశ్వరరావు,మేకల రమణయ్య, పోట్లూరి అంకమ్మరావు తదితరులు పాల్గొన్నారు.

# టీచర్ల బదిలీల్లో గందరగోళం

**ఒంగోలు-నవభూమి** : టీచర్ల బదిలీలు ఆన్‌లైన్‌లోనే నిర్వహిస్తామని రెండు నెలల ముందుగానే అధికారులు ప్రకటించినా ఆమేరకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంలో విఫలమయ్యారు. టీచర్ల బదిలీల్లో పాయింట్ల కేటాయింపే కీలకం. వాటి ఆధారంగానే ఉపాధ్యాయులకు వారు కోరుకున్న స్థానాలను కేటాయిస్తారు. అయితే ఈ విషయంలోనూ తిరకాసు చోటుచేసుకుంది. గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయుల ప్రాథమిక సీనియారిటీ జాబితాల్లో ఒక్కరికి కూడా స్పౌజ్ పాయింట్లు కలవ లేదు. ఈ విషయం రెండు రోజుల క్రితం కమిషనర్ కార్యాలయ ఐటీ సెల్‌కు నివేదించినా పరిష్కారం కాలేదు. శనివారం రాత్రి కమిషనర్ కార్యాలయం హెచ్‌ఎంల ప్రాథమిక సీనియారిటీ జాబితాను స్పౌజ్ పాయింట్లు లేకుండానే విడుదల చేసింది. దీంతో వారు ఆందోళన చెందుతూ ఆదివారం డీఈవోను కలిసి వినతిపత్రాలు ఇచ్చారు. కొందరికి స్పౌజ్ ఉందని సర్టిఫికెట్ అప్‌లోడ్ చేసినా ఐదు పాయింట్లు కలవడం లేదు. మరికొందరికి సర్టిఫికెట్ లేకపోయినా, స్పౌజ్ లేదని చెప్పినా పాయింట్లు కలిశాయి.చట్టబద్ధంగా విడాకులు తీసుకున్న కొందరు మహిళలకు ఐదు పాయింట్లు కలవలేదు.

## కార్పొరేషన్‌లో కాక

**ఒంగోలు-నవభూమి** : ఒంగోలు నగరపాలక సంస్థ పాలకవర్గంలోవేరు కుంపట్లు ఏర్పడ్డాయి. పాలకవర్గం ఏర్పాటైన తొలిరోజు నుంచి మేయర్ గంగాడ సుజాతతో కలిసి నడిచిన పలువురు కార్పొరేటర్లు ఇప్పుడు ఆమె వ్యవహార శైలి, పనితీరుపై గరంగరంగా ఉన్నారు. సుజాత అవినీతి శ్రుతిమించిందని బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. ఇటీవల కాలంలో అధికారులకు, తమకు తెలియకుండానే కొన్ని వ్యవహారాల్లో తానే నిర్ణయాలు తీసుకోవడాన్ని కూడా ఆక్షేపిస్తున్నారు. ఆదివారం ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌ను కలిసి నగర అభివృద్ధిలో మేయర్ తమను కలుపుకుపోవడం లేదని, ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని ఫిర్యాదు చేశారు. అధికారులను ఒత్తిడికి గురి చేయడంతోపాటు పలు అంశాలలో తానే సుప్రీం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు.మేయర్‌కు మెజారిటీ కార్పొరేటర్లు దూరంఒంగోలు నగర పాలక సంస్థలో 50 డివిజన్‌లు ఉండగా గతంలో జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో వైసీపీకి 43, టీడీపీకి ఆరు, జనసేనకు ఒకటి దక్కింది. దీంతో కార్పొరేషన్ పాలకవర్గం వైసీపీ పరమైంది. అయితే గత సాధారణ ఎన్నికల అనంతరం వైసీపీ మేయర్ గంగాడ సుజాతతోపాటు ఆపార్టీ కార్పొరేటర్లలో 18 మంది టీడీపీలో చేరారు. అనంతరం పరిణామాల్లో 21 మంది జనసేన తీర్థం పుచ్చుకున్నారు. చివరికి వైసీపీకి నలుగురు కార్పొరేటర్లు మాత్రమే మిగిలారు. ఇప్పటికే జనసేన కార్పొరేటర్లు మేయర్‌కు దూరంగా ఉంటున్నారు. వైసీపీ నుంచి టీడీపీలో చేరిన కార్పొరేటర్లంతా ఆమె తీరును వ్యతిరేకించడంతోపాటు అవినీతి ఆరోపణలు చేస్తున్నారు.మేయర్, కార్పొరేటర్లతో దామచర్ల వేర్వేరుగా భేటీ ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ఆదివారం టీడీపీ కార్పొరేటర్లు, మేయర్‌తో వేర్వేరుగా సమావేశమయ్యారు. మొదటగా కార్పొరేటర్లతో ఆయన మాట్లాడారు. వారి అభిప్రాయాలు, కార్పొరేషన్‌లో ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ కార్పొరేటర్లు మేయర్‌ను మార్చాలని ముక్తకంఠంతో కోరినట్లు సమాచారం. అందుకు తామంతా సంతకాలు చేస్తామని వెల్లడించినట్లు తెలిసింది. మేయర్ పెద్దఎత్తున అవినీతికి పాల్పడుతున్నారంటూ కొన్ని అంశాలను కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. ఆమె తన, మన అన్న తేడా లేకుండా ప్రతిదానికీ డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. తాము అడిగిన పలు పనులకు కూడా డబ్బులు డిమాండ్ చేస్తూ అవమానిస్తున్నారని వాపోయినట్లు సమాచారం.


## కోనసీమ జిల్లాలో విషాదం.. స్నానానికి వెళ్లిన ఎనిమిది

**కోనసీమ-నవభూమి** :జిల్లాలోని ముమ్మిడివరం (మండలంలో తీవ్ర విషాదం నెలకొంది. శుభకార్యానికి వచ్చిన యువకులు గోదావరిలో మిస్ అయ్యారు. స్నానం చేయడానికి వెళ్లిన 8 మంది యువకులు.. ఆ నీటిలోనే గల్లంతయ్యారు. ఈ ఘటన ముమ్మిడివరం మండలం కమిని లంక సమీపంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కె.గంగవరం మండలం శేరులంక గ్రామంలో ఓ శుభకార్యానికి కాకినాడ, రామచంద్రపురం, మండపేట గ్రామాల నుంచి పలు కుటుంబాలవారు వచ్చారు.సమీపంలోని గోదావరిలో స్నానానికి 11మంది యువకులు వెళ్లారు. వీరిలో ఎనిమిది మంది గల్లంతయ్యారు. కాకినాడకు చెందిన నలుగురు క్రాంతి(20), పాల్ (18), సాయి (18), సతీష్ (19) ఐ.పోలవరం మండలం ఎర్రగరువు గ్రామానికి చెందిన మహేష్, రాజేష్ (13), మండపేటకు చెందిన రోహిత్, శేరులంకకు చెందిన మహేష్‌లు గోదావరిలో గల్లంతయ్యారు. ఈ విషయం తెలియడంతో యువకుల కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఆయా కుటుంబాలు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయాయి. పోలీసులకు కుటుంబ సభ్యులు సమాచారం అందజేశారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు. గజ ఈతగాళ్లు గోదావరిలో దిగి యువకుల కోసం వెతుకుతున్నారు. వారి ఆచూకీ ఇంకా తెలియకపోవడంతో టెన్షన్ పడుతున్నారు.

## అధ్వానంగా రోడ్లు

**రాప్తాడు-నవభూమి** : మండల కేంద్రమైన రాప్తాడు నుంచి గంగలకుంట గ్రామానికి వెళ్లే దారి గుంతలమయంగా ఉంది. చాలా ఏళ్ల క్రితం నిర్మించడంతో తారురోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయి. మండల కేంద్రమైన రాప్తాడు నుంచి గంగలకుంట రెండు కిలోమీటర్ల దూరంలో ఉంది. 44వ, 42వ జాతీయరహదారులకు పక్కనే ఉన్న ఈ గ్రామానికి రోడ్డు గుంతల మయంగా ఉంది. చాలా ఏళ్ల నుంచి తారురోడ్డుకు మరమ్మతులు కూడా చేయలేదు. అలాగే గత వైసీపీ ప్రభుత్వంలో గ్రామ చెరువు మరవ సమీపంలో జగనన్న కాలనీ ఏర్పాటైంది. ఇళ్లు మంజూరవడంతో లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకున్నారు. కాలనీకి వెళ్లే దారి మట్టి రోడ్డు కావడంతో వర్షాకాలంలో చిన్నపాటి వర్షానికే బురదమయంగా మారుతోంది. రోడ్డుకు మట్టి తోలించి చదును చేస్తే కాలనీకి, పొలాలకు వెళ్లే వారికి సౌకర్యంగా ఉంటుందని ప్రజలు కోరుతున్నారు.ప్రమాదకరంగా గుంత రాప్తాడు మండలంలోని బండమీదపల్లి నుంచి వరిమడుగు వెళ్లే దారిలో పిఏబీఆర్ కుడి కాలువ సమీపంలో గుంత ప్రమా దకరంగా ఉంది. ఆ దారి గుండా నిత్యం వాహనాలు వెలుతుంటాయి. రాత్రి సమయంలో కూడా ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలు వెలుతుంటాయి. రహదారి మధ్యలో గుంత ఉండటం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి రహదారి మధ్యలో ఉన్న గుంత పూడ్చాలని ప్రజలు కోరుతున్నారు.

## ఇనసర్వీస్ టీచర్లకు బదిలీల్లో అవకాశమివ్వాలి



**అనంతపురం-నవభూమి** : ఉపాధ్యాయుల బదిలీల్లో ఇనసర్వీస్ బీఈడీ టీచర్లకు అవకాశం కల్పించాలని ఎంఈఎఫ్ నాయకు లు డిమాండ్ చేశారు. శనివారం ఆ సంఘం జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ ఇతర నాయుకులు డీఈఓ ప్రసాద్‌బాబును కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎస్‌జీటీలుగా పనిచే స్తూ.. ఇనసర్వీస్‌లో బీఈడీ కోర్సు చాలా మంది టీచర్లు చేస్తున్నారన్నారు. అయితే 2023-2025 బ్యాచ టీచర్లు మాత్రమే బదిలీకి దరఖాస్తు చేసే వెసలుబాటు ఇచ్చారన్నారు. 2024-26 బ్యాచ టీచర్లకు అవకాశం ఇవ్వక పోవడంతో వారికి తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. వీరిలో కూడా చాలా మంది 2016లో నుంచి మారుమూల ప్రాంతాల్లో తొమ్మిదేళ్ల పాటు పనిచేసిన వారు ఉన్నారన్నారు. అయితే అలాంటి వాళ్లకు ఈ బదిలీల్లో అవకాశం ఇవ్వకపోవడంతో 1977 నుంచి ఇన సర్వీస్ ఎస్సీ, ఎస్టీ టీచర్ల ఆనడ్యూటీ సౌకర్యాన్ని ప్రభుత్వమే నీరుగార్చినట్టు అవుతుందన్నారు. ఆ వర్గం టీచర్ల సమస్యను దృష్టిలో ఉంచుకుని వాళ్లకు బదిలీల్లో దరకాస్తు చేసుకోడానికి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ మేరకు డీఈఓకు వినతిపత్రం అందించారు.